17-12-51

THE ANDHRAPATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

ఎన్నికల ప్రచారం
మీకు కావలసిన ఎలక్షన్ వాల్ పోస్టర్లు అన్ని సైజులలోనూ, అనేక రంగులలో ముద్రించి సంపగలం. వెంటనే వ్రాయండి.
సినీలిటో వర్క్స్,
హనుమాన్ పేట, విజయవాడ 2.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 254 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 17-12-1951 వెల 1 అణా, హోల్సేల్ 0-1-2.

'పరస్పరాంగీకారంతో ఏర్పడిన భాషారాష్ట్రాలు దేశఐక్యతకు భంగంతెచ్చేవే'

మలాన్ జాతివిద్వేషవిధానంపై మణిలాల్ వ్యక్తి సత్యాగ్రహం

శ్వేతజాతికి నిర్దేశించిన ప్రదేశాలలో ప్రవేశించినా పోలీసులు అరెస్టుచేయలేదు

వాన్‌రీనెట్ (ఆరెంజ్ ఫ్రీస్టేట్), డిసెంబరు 15: బ్రిటిషు ఇండియా కాలోనీ వల్ల జాతులవారిని తెల్లజాతుల వారితో సమాన హక్కులు లేకుండా బహిష్కరిస్తూ మలాన్ ప్రభుత్వము శాసించిన చట్టములను ఉల్లంఘించి ధిక్కరించుటకై గాంధి మహాత్ముని కుమారుడైన మణిలాలు గాంధి గారు ఒక్కరుమాత్రము ఏకవ్యక్తి సత్యాగ్రహమును సాగించుచున్నారు. దక్షిణ ఆఫ్రికాలోని ఆరెంజ్ ఫ్రీ స్టేటులో మొత్తము 20 మంది భారతీయులున్నారు. ఇంతకుమించి భారతీయులెవ్వరూ దీనిలోనికి ప్రవేశించరూదనే శాసనమొకటి ఉంది. నేటాలునుంచి ఆరెంజ్ ఫ్రీస్టేటులోనికి నేడు మణిలాలు గాంధి గారు వెళ్ళారు. సరిహద్దులో నేటాలులోని వాన్‌రీనెట్ స్టేషనునుండా వీరు వెళ్లుచుండినప్పుడు ఆస్టేషనులో జనులు ఎవ్వరూ లేరు. నేటాలులోని ఆ సరిహద్దు స్టేషనునుదాటి 20 మైళ్లు ప్రయాణంచేసి ప్రక్కనున్న ఆరెంజ్‌ఫ్రీస్టేటులోని హార్రిస్మిత్ అనే స్టేషనుకువచ్చే సరికి చాలామంది జనులు యీ వింతి విశేషంగా చూడడానికి వచ్చారు.

ఇక్కడ స్టేషనులో ఉన్న ఒక బంగాళా "యూరోపియనులు ఉపయోగించుటకు మాత్రమే" ప్రత్యేకింపబడియున్నది. కాని, యీ బంగాళానిముందుగానే మణిలాలు గాంధి గారు నడచి పోయిరి. అక్కడ ఒక పోలీసు ఆయనను ప్రశ్నించారు. ఆ బంగాళానిముందు ప్రకటనను తాను గూచిచానని మణిలాలు గాంధి గారు జవాబు చెప్పారు. కాని, ఆపోలీసు కానిస్టేబిలు ఆయనను అరెస్టు చేయలేదు. వాన్‌రీనెట్ స్టేషనుపక్కన నేడు ఉదయము తెల్లవారుజామున ఆయన పోవుచుండగా అధికారులెవ్వరూ లేరు. తాను యీ ప్రకారంగా ప్రభుత్వ శాసనం ఉల్లంఘిస్తానని వారం రోజుల క్రిందటనే ముందుగా దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రి డా॥ డేనియల్ మలాన్‌గారికి తెలియచేసివున్నారు. కాని ఆయనను అరెస్టు చేయలేదు. ఆరెంజ్ ఫ్రీస్టేటులో మనస్పర్థలుగల బోంఫాంటేనుకుమణిలాల్ గాంధిగారువల్లి అచటినుండి ఒక గ్రామానికి వెళ్ళి అక్కడ మకాము చేస్తారు. ఈ విషయములో మణిలాలు గాంధిగారు యిలా అన్నారు: నేను ప్రయత్ని పూర్వకముగా ఈ శాసనోల్లంఘనము చేస్తున్నప్పటికి నా విషయములో అధికారులు ఎవ్వరూ చర్య జరపకుండా ఉన్నందుకు వారి ఔదార్యమును నేను ప్రశంసిస్తున్నాను. కాని, సోదర భారతీయులను కూడా యిటి ఔదార్యంతోనే చూచిన పోవలెనంటల్ల నా మనస్సుకు సంతృప్తి లేకుండా ఉంది.

హిరాకుడ్ ప్రాజెక్టు వ్యయ పునః పరిశీలన

న్యూఢిల్లీ, డిశంబరు 15: హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో పునః పరిశీలించి సవివరంగా నివేదిక తయారుచేయడానికి గాను భారతప్రభుత్వం త్వరలోనే ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని నియమించదలచింది. మొదట్లో ఈ ప్రాజెక్టుక్రింద 47 కోట్లుమాత్రం ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. కాని ఇటీవల యంత్రసామగ్రి ధరలు చాలా పెరిగినందువల్ల ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేటప్పటికి 87 కోట్లు అయినా ఖర్చు అవుతుందని ఇప్పుడు అనుకుంటున్నారు.

ఈ పై జెప్పిన కమిటీలో బెంగాలు ప్రభుత్వపు ఇంజనీరు ముజుందార్, మద్రాసు ప్రభుత్వపు ఇంజనీర్లుతిరుమల అయ్యంగారు, జి. సుందరం సభ్యులుగా వుంటారు.

ట్రూమన్‌తో డచ్చి ప్రధాని సంభాషణలు

హేగ్, డిశంబరు 15: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్‌తో సంభాషణలు జరిపే నిమిత్తం డచ్చి ప్రధాన మంత్రి విలెమ్‌డ్రీస్ జనవరి 11 తే ఇక్కడి నుండి విమానంలో అమెరికాకు బయలుదేరుతారని వేడిక్కడి అధికారత్యా ప్రకటన జరిగినది.

హైదరాబాద్ బహిరంగ సభలో నెహ్రూ వివరణ

దేశంలో నేటికీ కాంగ్రెస్‌దే పైచెయ్యి అని ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెంబరు 15: "కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని నిలుపుకొని, అభివృద్ధిమార్గాన ముందుకు సాగదలచినట్లయితే భారతదేశం మతదురభిమానమూ, రాష్ట్రాభిమానమూ అనే రెండు అరిష్టాలను దయాదాక్షిణ్యాలు లేకుండా ఎదుర్కొని పోరాడవలసివుంటుంది. అవి రెండూ దేశ సమైక్యానికి మహత్తమ అవరోధాలు" అని కాంగ్రెసు అధ్యక్షులు జవహర్లాల్ నెహ్రూ ఇవాళ సాయంత్రం ఇక్కడ చరిత్ర ప్రసిద్ధమైన ఫతేమైదానంలో జరిగిన బ్రహ్మాండమైన సభయందు ప్రసంగిస్తూ చెప్పారు.

సుమారు 4 లక్షల జనం నగరం నలుమూలల నుంచీ వచ్చి, నెహ్రూ దర్శనంచేసుకొని ఆయన ఉపన్యాసం వినడానికై అత్యుత్సాహంతో సభ తీరారు. ఆయన ఉపన్యాస వేదికపైకి ఎక్కగానే 'జవహర్లాల్ కీ జై' అనే జయఘోషలు అన్ని లక్షల కంఠాలనుంచీ ఒక్కసారిగా ఉబికి మిన్నుముట్టాయి. కాంగ్రెసు అధ్యక్షులు సుమారు గంటన్నరసేపు గంభీరోపన్యాసం చేశారు. ఈ ఎన్నికల సందర్భంలో వోటర్లను ఎదుర్కొంటున్న విషయ

2వ పేజీ చూడుడు

'గాంధిసిద్ధాంతాలప్రాశస్త్యాన్ని గ్రహించివాటిని ఆరాధించాలి'

సికింద్రాబాద్‌లో మహాత్ముని కంచు విగ్రహ ఆవిష్కరణ: నెహ్రూ ఉద్బోధ

హైదరాబాదు, డిసెంబరు 15: మహాత్ముని బోధనలను ఎంతమట్టుకు తా మనుసరిస్తున్నామో ఒక్కమారు అంతర్వీక్షణ చేసి చూసుకోవాలని పండితనెహ్రూ 'మహాత్మాగాంధీకీ జై' అంటూ దిక్కులు మారుమోగేటట్లుగా కేకలు వేస్తున్నవారిని ఇవాళ హెచ్చరించారు.

సికిందరాబాదులో కేట్లా మహాసంపడిగల వర్తక స్థానమైనజేమ్సువీధి చతుష్పథంలో ఎనిమిది అడుగుల ఎత్తున కంచుతో నిర్మితమైన విగ్రహానికి పండితనెహ్రూ ఇవాళ ఆవిష్కరణ జరిపారు. విగ్రహాంతయారు చేసింది నాగప్ప అనే శిల్పి, తయారు చేయించిన ఉదారుడు టి. అంజయ్యగారు. దీని నిర్మాణానికి సుమారు 18 వేల రూ. లు పట్టేయుంటుందని అంచనా వేయబడింది. విగ్రహానికి అడుగున 'సత్యమే దైవమనే సుభాషితమూ, 'ఇది అద్వంగా తెలు దెశిమి' అని వీధులు భావించుచుండగే భారతదేశం కోసమైనేను పాటుపడతాను' అనే మహాత్ముని ప్రవచనమూ చెక్కబడినాయి.

ఈ విధంగా కంచులోనో, చలరాతిలోనో మహాపురుషుల స్మారకచిహ్నాలను నెలకొల్పడం మూలంగా బాహ్యవ్యక్తిత్వాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చినట్లవుతుంది. అంతమాత్రం చాలదు. ఆ మహనీయులు వేటికోసమై జీవితమంతా అలమటించి అలమటించి జీవితాలు చాలించారో ఆ సిద్ధాంతాలు కూడా, ఇట్టివాటిని ఆరాధించేవారు, ఆకళించుకొని ఆరాధించాలి." అని ఆయన ప్రజలను హెచ్చరించారు.

సాలార్‌జంగ్ మ్యూజియం ప్రారంభోత్సవం

హైదరాబాదు, డిసెంబరు 16: ఇవాళ ఉదయం దివాన్ దేవిడీలోని నవాబ్ సాలార్‌జంగ్ ప్రాసాదంలో ఏర్పాటైన సాలార్‌జంగ్ మ్యూజియమునకు జవహర్లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

మ్యూజియం భవనానికి రాగానే నెహ్రూకు సాలార్‌జంగ్ ఎస్టేట్ కమిటీ అధ్యక్షులైన పి. వి. సుబ్బారావుగారూ, సాలార్జంగు బంధుమిత్రులూ యథావిధిగా స్వాగతమిచ్చి సత్కరించారు. వేదికమీద శ్రీమతి విజయలక్ష్మి, ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్, యస్. నాయక్ ప్రభృతులు ఆసీనులైనారు. ఈ ప్రదర్శనశాల ప్రారంభోత్సవం జరుపవలసిందిగా ముఖ్యమంత్రి వల్లోడీగారు నెహ్రూను కోరారు.

నవాబ్ సాలార్‌జంగ్ 1949 లో కీర్తిశేషులైనారు. ఆయన

(5-వ పేజీలో చూడుడు)

బ్రిటిష్ పౌండు మారకం రేటుపైస్వేచ్ఛావ్యాపారం

నిబంధనలను సడలిస్తూ ప్రభుత్వ నిర్ణయం

లండన్, డిసెంబరు 15: బ్రిటిష్ కన్సర్వేటివు ప్రభుత్వం పౌండు-డాలరు ద్రవ్యమారకపు వ్యాపారం మీద ప్రభుత్వపు కంట్రోలును సడలించింది.

కాని, 2.80 అమెరికను డాలరులకు ఒక బ్రిటిష్ పౌండు సమానము అనే టటువంటి ప్రభుత్వ నిర్ణీత ద్రవ్యమారకపు రేటును శాసనప్రోక్తంగా అధికారిత్యా ఏర్పరుపబడిన ప్రమాణంగానే ఉంచింది. ఒక ఔన్సు బంగారమునకు 250 పౌండ్లింగులు వెల అనేది కూడా స్థిరప్రమాణంగానే ఉండబడింది. కాని, రేపు సోమవారము నుండియు ఇంగ్లాండులోని బ్యాంకులు తమకు వీలైన మారకపురేట్లు ప్రకారముగా డాలరులు బాయిదా బేరాలకు విక్రయించవచ్చును. ఇంగ్లాండు బ్యాంకు (ప్రభుత్వ బ్యాంకు) యీ మారకపు రేటును వాయిదా బేరాలకు యికముందు నిర్ణయిస్తూఉండదు. డాలరులను కొనుక్కొనేవారికి ఇంతవరకున్నూ ఇంగ్లాండు బ్యాంకు అధికారి రేటును నిర్ణయించి ఆ రేటును కంట్రోలు చేస్తూ ఉన్నారు. వాయిదాబేరాలకు ఇకముందునుంచీ ఆయా ద్రవ్యమారకపు బ్యాంకులే తమ వ్యాపార సౌకర్యమునుబట్టి మారకపు రేటును నిర్ణయిస్తాయి. ఇంగ్లాండు బ్యాంకు నిర్ణయించదు. వాలు బేరాలకు (అనగా వాయిదా గడువులేకుండా సద్యఃఫలితాలు చేసికొనే ద్రవ్యమారకపు బేరాలకు) నిర్ణీత మారకపు రేటుమీద నూటికి 1 చొ॥ లేదాతో వ్యాపారబేరం సాగించుటకు యింతవరకు అవకాశం యివ్వబడింది. కాని యికముందు నూటికి 1 చొ॥ గాక యింకా ఎక్కువ లేదాతో ఉభయత్ర ద్రవ్యమారకపు బేరాలు జరుపుకోవచ్చు.

కాని, యీ ప్రోత్తి లేదా రేటు ఎంతవరకు ఉండవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయిస్తుందో యింకా వెల్లడికాలేదు. సోమవారంవరకు అది రహస్యంగానే ఉంటుంది. సరాసరి అమెరికను డాలరు ఖాతా కలిగినటువంటి బ్రిటిష్ బ్యాంకులు మాత్రమే పౌండు-డాలరు ద్రవ్యమారకపు వ్యాపారమును చేయుటకు అనుమతి యివ్వబడును. ఇంగ్లాండుబ్యాంకు అధికారుల ప్రత్యేక సభాసమావేశం జరిపి పైరీతిగా తమ నిర్ణయములను ప్రకటించారు. గతరాత్రి కెనడా ప్రభుత్వము తమదేశపు డాలరుకు ప్రభుత్వ నిర్ణీతప్రమాణములైన మారకపురేటు కంట్రోలు ఉండదని ప్రకటించి తమ డాలరుకు యథేచ్ఛ వ్యాపార అవకాశమును కల్పించింది. కెనడా ప్రభుత్వం గతరాత్రి చేసిన యీ ప్రకటన మూలంగా బ్రిటిషు ప్రభుత్వము కూడా తన ద్రవ్యమారక వ్యాపార కంట్రోలు నిబంధనలను సడలించుటకు కొంత ప్రోత్సాహం కలిగింది. ఇకముందునుంచి, విదేశీద్రవ్యమారకపు వ్యాపారం ప్రభుత్వపు బ్యాంకు అయిన ఇంగ్లాండు బ్యాంకు ద్వారానే జరిగి తీరవలెనే నియమం పోతుంది. ఇంగ్లాండులోని ఇతర మారకపువ్యాపారం గల బ్యాంకులన్నింటి ద్వారా జరుగుతుంది. ఏరోజుకు ఎంత మారకపు రేటును ఇంగ్లాండులోని ప్రయివేటు బ్యాంకులు ఆరోజున ఉండెగిరాకీని బట్టి నిర్ణయిస్తాయో ఆ మారకపురేటుకు ఆరోజున విదేశీ ద్రవ్యములొక్క కొను [illegible] అమ్మకంగాని ఉం[illegible] ఇందులో వాయిదా బేరా[illegible] బ్యాంకులు చేస్తూఉండగావు. ఇట్టి వాయిదా బేరాలలో బ్యాంకులు నష్టపడవచ్చు లేదా లాభపొందవచ్చు. ఈ వ్యాపారసామాన్యం అంతా ఇంగ్లాండులోని ప్రయివేటు బ్యాంకులకే కలిగి వేయడమైనది. అమెరికను డాలరు, కెనడాదేశపు డాలరు, హాలెండు దేశపు గిల్డరు బెల్జియం దేశపు ఫ్రాంకు (ఫ్రాన్సు యొక్క ఫ్రాంకు), స్విజర్లాండు దేశపు ఫ్రాంకు యివన్నీ కూడా బ్రిటిష్ బ్యాంకుల విదేశీ ద్రవ్యమారక వ్యాపారములో అమ్మబడుతూ కొనబడుతూ ఉండే విదేశీ ద్రవ్యాలు. ఈ విదేశీ ద్రవ్యాల కొనుగోలువలను అమ్మకము వలను బ్రిటిష్ బ్యాంకులకు కమీషను లభిస్తుంది. యుద్ధానికి పూర్వము లండనులోని ప్రయివేటు కంపెనీల బ్యాంకులద్వారా, అనేక విదేశీ ద్రవ్యాలమారకం వ్యాపారం అపారంగా జరుగుతూఉండేది. అనేకవందల కోట్ల ద్రవ్యమారక వ్యాపారం జరుగుతూఉండేది. అందువల్ల యీ బ్రిటిష్ బ్యాంకులకు కోటికొలది పౌనుల లాభం వస్తూ ఉండేది. కాని యీ ద్రవ్యమారకపు వ్యాపారాన్ని రెట్టను ఇటీవల ప్రభుత్వబ్యాంకు అయిన ఇంగ్లాండుబ్యాంకు కంట్రోలు చేయడం మూలంగాను, విదేశీ ద్రవ్యమారక వ్యాపారం అంతా యీ ప్రభుత్వ బ్యాంకు ద్వారానే జరుగుట మూలంగాను ప్రయివేటు బ్రిటిషు బ్యాంకులకు యిబ్బందులు వస్తూ ఉండే ద్రవ్యమారకపు కమీషను లాభాలు పోయినాయి. తిరిగి బ్రిటిషు బ్యాంకులకు ఈ లాభాదాయములు వృద్ధి అవుతాయి. వర్తకులు ఎవరైనా డాలర్లు కొనాలంటే ఇంతవరకున్ను ఇంగ్లాండు బ్యాంకుద్వారానే కొనాలి. ఇకముందునుంచి ఏ బ్రిటిషు బ్యాంకు ద్వారానైనా కొనవచ్చు. యీ సడలింపువల్ల వ్యాపారస్థులకు అందరికీ వ్యాపారంలో కొంత మార్గువస్తుంది.

బ్రిటిషు కామనువెల్తు రాజ్యాల తాలూకు ఖజానా మంత్రులసభ త్వరలోనే లండనులో జరుగబోవుచున్నది. అటి పందర్భములో యింతకు జరుగుగా యిప్పుడే యీ ద్రవ్యమారక వ్యాపార నిబంధనలను బ్రిటిషు ప్రభుత్వం సడలించ వలసిన అగత్యం ఏమిటో తెలియడం లేదు. బ్రిటనుకు యీముఖ్య కాలంలో డాలరు ద్రవ్యనిల్వలు తగ్గిపోయినాయి, ఇట్టి పరిస్థితిలో యథేచ్ఛగా బ్యాంకుకే డాలరు మారకం రేటును నిర్ణయిస్తూ డాలరులు కొనుబడేని సాగించే యెడల, డాలరు గిరాకీ హెచ్చి పౌను విలువ ఇంకా తగ్గడం సంభవించ వచ్చు. కాని, ఒక నిర్దిష్ట పరిమితికి మించి డాలరులను కొనగూడదనే నిబంధనను అమలు పరచుటకు బ్రిటిషు ప్రభుత్వం పూనుకొనవచ్చు.

బొంబైలో మరొక పెట్రోల్ శుద్ధి యంత్రాగార స్థాపనకు నిర్ణయం

బర్మాషెల్ కంపెనీకి భారతప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ఏడాదికి 15 ల. టన్నుల పెట్రోలియమును శుద్ధిచేయగల మరో ఆధునిక పెట్రోలు యంత్రాగారాన్ని ఒకదానిని బొంబాయిలో నెలకొల్పడానికి భారత ప్రభుత్వం బర్మాషెల్ కంపెనీవారికి అనుమతి యిచ్చింది.

ఇంతకుపూర్వం స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనికి కూడా ఇలాంటి యంత్రాగారమే ఒకటి బొంబాయిలో నెలకొల్పడానికి భారత ప్రభుత్వం అనుజ్ఞ ఇచ్చివుంది. వాక్యూమ్ ఆయిల్ కంపెనీవారి ఈ యంత్రాగారానికి, త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని తెలుస్తున్నది.

ఇలాగే తూర్పు కోస్తాలో కూడా మరో యంత్రాగారాన్ని స్థాపించే విషయమై కాలెక్స్ ఆయిల్ కంపెనీవారితో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది. బర్మాషెల్ కంపెనీవారు తమయంత్రాగారం క్రింద 20 కోట్ల పౌన్లదాకా పెట్టుబడి పెట్టడానికి నిశ్చయించుకున్నారు. ఈ యంత్రాగారంవల్ల అనేకమంది భారతీయులకు ఉద్యోగాలు లభించటం, సాంకేతిక నైపుణ్యం అలవడటం ఈ మొదలైన మేళ్ళన్నీ అలావుండగా, భారత ప్రభుత్వానికి 8 కోట్ల రూ. దాకా విదేశీద్రవ్యం ఆదా అవుతుంది. ఇదిగాక ప్రభుత్వానికి ప్రత్యక్షంగా 2 కోట్ల రూ. లాభం కూడా వస్తుంది.

చర్చిలు గౌరవార్థం సమితి ప్రత్యేకసభ

ప్యారిసు, డిసెంబరు 15: బ్రిటిష్ ప్రధానమంత్రియగు విన్‌స్టన్ చర్చిగారి గౌరవార్థము ప్యారిసులో ఐక్యరాజ్య సమితి మహాసభయొక్క ప్రత్యేక సమావేశిమొకటి జరుపబడునని యు, దానికి హాజరుకావలెననియు చర్చిలు గారిని సమితికార్యాలయము అధికారిత్యా కోరినదని తెలుస్తోంది.

'అణ్వస్త్రాల పూర్తి నిషేధానికి పశ్చిమ రాజ్యాలు సర్వసిద్ధమే'

అది సక్రమంగా అమలు జరగాలని రాజకీయ సంఘంలో అమెరికా ప్రతినిధి ప్రకటన

పారిస్, డిసెంబరు 15: "అణ్వస్త్రాలను నిషేధించడానికి మాకేమీ అభ్యంతరం లేదు, కాని ఎవ్వరికీ ఎవ్వరి వల్లా భయము నేది లేకుండా తగిన కట్టుదిట్టాలు చేయాలనిమాత్రం మేముకోరుతున్నాము," అని అమెరికా ప్రతినిధి డా॥ ఫిలిప్ జెస్సప్ ఈ వేళ రాజకీయ సంఘంలో ఉపన్యసిస్తూ అన్నారు.

"ఆటంబాంబును పూర్తిగా నిషేధించడానికీ, ఇతర రకాల ఆయుధాలను తగ్గించడానికీ, పాశ్చాత్యరాజ్యాలు సిద్ధమే. కాని ఆనిషేధం సక్రమంగా అమలుజరిగేటట్టు చూడాలని మా అభిప్రాయం. ముందు ఈ అస్త్రసన్యాసానికి, ఒక నిర్దిష్టమైన కార్యక్రమం తయారుచేయాలి; తర్వాతి ఆ కార్యక్రమానికి రష్యా అంగీకరించాలి; ఇవి రెండూ జరగనంతకాలం అస్త్రసన్యాసం అనేది అసాధ్యమనే విషయం మీరంతా ఒప్పుకుంటారనుకుంటాను. ఇప్పటివరకు కొన్ని పరిమితమైన అంశాలలో అంగీకారం కుదిరింది. ఈ ఏకమత్యాన్ని యింకా విస్తృతం చేయడానికి ఈవాతావరణం తోడ్పడుతుందని ఆశిస్తున్నాను," అని జెస్సప్ తెలిపారు.

అణ్వస్త్రాల గురించిగానీ, ఇతర ఆయుధాల గురించిగానీ ఎవరికి ప్రతిపాదన చేసినా నిరాయుధీకరణసంఘం అన్నిటినీ శ్రద్ధతో పరిశీలించవలసి వుంటుందని తీర్మానంలో తాముకు సవరణ చేర్చినట్లు జెస్సప్ వివరించాడు.

గతవారం సంప్రతింపులు జరిపిన అగ్రరాజ్య చతుష్టయ తాలూకు సబ్‌కమిటీని పునర్నిర్మించాలని సిరియా ప్రతిపాదించగా జెస్సప్ అందుకు నిరాకరించాడు. వర్తమాన ప్రపంచ పరిస్థితులనుగురించి అంతర్జాతీయ పలిబుచ్చుతూ తీర్మానంలో ఒకవాక్యం చేర్చాలని లెబనాన్ ప్రతిపాదించింది. లెబనాన్ ప్రతిపాదించిన ఈ సవరణకు జెస్సప్ అంగీకరించాడు.

రష్యన్ ప్రతినిధి సోబోలేక్ మాట్లాడుతూ, పాశ్చాత్య రాజ్యాల తీర్మానంలో అణ్వస్త్రాల కంట్రోలుకు తగినంతి ప్రాధాన్యం ఇవ్వబడలేదనీ, ఈ పని తెలియక చేసిందో తెలిసి చేసిందో తనకు అర్థంకావటం లేదనీ, ఆక్షేపించాడు. బ్రిటిష్ ప్రతినిధి సెల్విన్‌లాయిడ్ ప్రసంగిస్తూ, రష్యా ప్రతిపాదించిన రష్యన్ సవరణలో ని అంశాలన్నీ తమ తీర్మానంలో జతపరచబడివాయని అన్నాడు.

రష్యా విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్స్కీ, పాశ్చాత్యరాజ్యాల ఈ కొత్తి ముసాయిదామీద పోరాడారం నాడు గాని ముంగళవారంనాడు గానీ ప్రసంగించనున్నట్లు అనుకుంటున్నారు. పాశ్చాత్యరాజ్యాల కొత్తి ముసాదాకు రష్యన్ ప్రతినిధులిచ్చిన మళ్ళీ కొన్ని సవరణలు తియారుచేసి వినిపించేలా ప్రతినిధులకూ అందజేసింది. ఈ సవరణలనుబట్టి రష్యావైఖరి ఏమీ మారలేదని స్పష్టం అవుతున్నది.

బంగారు కడ్డీలు అధికార్ల స్వాధీనం

బొంబాయి, డిశంబరు 15: పర్షియాను సింధుశాఖనుండి కరాచీమీదుగా నేడు ఇచ్చటికి వచ్చిన నావ 'దాగా' నుండి బొంబాయి కస్టమ్సు అధికారులు 2 లక్షల రూపాయలు విలువచేసే 38 బంగారు కడ్డీలను వశపరుచుకున్నారు. 5 గంటలు వదకగా యిది దొరికింది. దీన్ని దొంగతనంగా తీసుకొని వచ్చారు. ఇది తమదని యెవ్వరూ చెప్పలేదు. దీన్ని అధికారులు జప్తుచేశారు. దీనితోపాటు ఈ మాసంలో 30 లక్షల రూపాయలు విలువచేయు బంగారము అధికారుల వశమయింది.

ఆంధ్రలో నెహ్రూకు వ్యతిరేక ప్రదర్శనాలు

నడిపించాలని స్వామి సీతారాం సంకల్పం

గుంటూరు, డిశంబరు 16: నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన బహిరంగసభలో స్వామి సీతారాం తమ ప్రాణోపవేశ విరమణానంతరం ఆంధ్రరాష్ట్ర సిద్ధికోసం జరిగిన కృషిని వివరిస్తూ, నెహ్రూగారితో వినోబాజీతో సహా అందరూ జరిపిన సంప్రదింపులు విఫలమైనాయని వెల్లడించారు. ఇక సత్యాగ్రహానికి పూనుకోవటం తప్ప తమకు మార్గాంతరం లేదని అన్నారు.

రేపు 26, 27 లలో నెహ్రూ ఆంధ్రదేశంలో పర్యటిస్తున్నప్పుడు అన్ని ముఖ్య కేంద్రాలలోనూ, ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రవాంఛ ఆంధ్రులకు ఎంతో ప్రగాఢమైనదీ కంఠస్థం కట్టేటట్లు కన్పించే విధంగా వ్యతిరేక ప్రదర్శనాలను నడిపించాలని స్వామీజీ ఆశిస్తున్నారు. ఈ ప్రదర్శనలు శాంతియుతంగా, నినాదాలు చేసుకొంటూ నడిచిపోవాలని ఆయన నిర్దేశిస్తున్నారు. ఆంధ్రులంతా సత్యాగ్రహులుగా చేరి, క్రమబద్ధంగానూ, శాంతియుతంగాను నడుచుకోవలసిందని విజ్ఞప్తి చేస్తున్నారు.

వినోబాజీ తమకు వ్రాసినట్లుగా లోగడ పత్రికలలోపడ్డ వార్తలు అనధికారమైనవనీ, ఆధారరహితమైనవనీ, అసత్యమైనవనీ స్వామీజీ ఖండించారు. అయితే ఆ లేఖలోని అంశాలు ఏమిటో పైకి వెల్లడించటానికి నిరాకరించారు. వాటిని వెల్లడించినందువల్ల ఎట్టిప్రయోజనమూ వుండబోదని, కాకపోయినా వాటిని బహిరంగ పరచేందుకు వినోబాజీ అనుమతి ముందుగా పొందటం అవసరమనీ, రాష్ట్రవ్యాపక సంఘం కూడా వాటినిబహిరంగం చేయటాన్ని ఆమోదించవనీ ఆయన అన్నారు.

(స్వ. వి.)

ఆంధ్రలో నెహ్రూకు స్వామీ సీతారాం సూచన

"ఆంధ్రలో అడుగుపెట్టేముందు రాష్ట్రంగురించి ప్రకటనచేయాలి"

పండిట్ నెహ్రూకు స్వామీ సీతారాం సూచన

గుంటూరు, డిశంబరు 16: ఆంధ్రదేశంలో నెహ్రూ పర్యటన సందర్భంలో, ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రవాంఛను వ్యక్తపరచడానికి ప్రదర్శనాలు యేర్పాటుచేయడానికి స్వామీ సీతారాం సంకల్పించారు. తమ సంకల్పాన్ని తెలియజేస్తు వారు పండిత నెహ్రూకు బహిరంగ లేఖ వ్రాశారు. ఆ లేఖలో యిలా ఉన్నది.

"సర్వోదయ సిద్ధాంతాలకు నన్ను నేను అంకితం చేసుకొన్నాను. ఆంధ్రరాష్ట్ర సాధనకు నేను కంకణం కట్టుకొన్నాను. అందు నిమిత్తం ప్రాణత్యాగంచేయడానికికూడా సంసిద్ధమే: ఆంధ్రరాష్ట్ర సాధనకు యిప్పుడిక రెండే రెండు మార్గాలున్నాయి అని ఒకటి తపస్సు, రెండు సత్యాగ్రహం. ఈ రెంటిలో ఏదో ఒకటిగాని, లేదా రెండుగాని కార్యరూపందాల్చవచ్చు. అయితేమీరు అధినేతగా ఉన్న ప్రభుత్వం నా నుండి యింతి పెద్ద మూల్యాన్ని రాబట్టుకొనే పరిస్థితి కల్పింపకుండురుగాక."

కాంగ్రెస్ అధ్యక్షుపదవిగాని, భారత ప్రధాని పదవిగాని వదులుకోవాలని యీ రెండు ఒక వ్యక్తికేఉంటే వినాశానికి, నియంతృత్వానికి దారి తీస్తుందని, నెహ్రూకు స్వామీసీతారాం సలహాయిచ్చారు.

ఏ అభ్యర్థులను ఎన్నుకోవాలో ప్రజలఇష్టానికి, వారి వివేకానికు వదలాలి. అంతేగాని, నెహ్రూఒక్కడే దేశభవిష్యత్తును తీర్చిదిద్దగలడు గాబట్టి కాంగ్రెసు అభ్యర్థులనే ఎన్నుకోవాలి అని సాగుతున్న కుచ్చితి ప్రచారం తగదు. ఆప్రచారానికి విజయం లభించే దుర్గతే, దళానికిపడితే, నీతినియమాలు లేని వ్యక్తులంతా తినచుట్టూ చేరినటు త్వరలోనే మీరు తెలుసుకోగలుగుతారు. సంఖ్యాబలంగల యీ నిరంకుశులు మీచేతినుండి చుక్కాని లాగివేసుకొంటారు. లేదా లంగరుండి తిన మనే అగాధమైన సముద్రంలో మిమ్మల్ని ముంచివేస్తారు." అని స్వామీజీ హెచ్చరించారు.

తెలుగుగడ్డపైకాలు పెట్టేముందే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై సుస్పష్టంగా ఒక ప్రకటన చేయాలని, అలా చేయడం ఔదార్యవంతంగా ఉంటుందని స్వామీజీ అర్థించారు.

నెహ్రూ పర్యటన సందర్భంలో తాము సంకల్పించిన ప్రదర్శనలను గురించి, స్వామీ సీతారాం, ముఖ్యమంత్రికి, సంజీవరెడ్డికి తెలియపర్చారు.

(స్వ. వి.)

కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు

—(o)—

కొర్తికనుమను కూడా చేర్చాలని నెహ్రూకువిజ్ఞప్తి

హైద్రాబాదు, డిసెంబరు 16: కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు త్వరలో నిర్మింపబడేటట్లు చూడవలసినదని అభ్యర్థిస్తూ కర్నూలులోకనే వక్‌సంఘం గతరాత్రి ప్రధాని నెహ్రూకు ఒక నివేదిక సమర్పించినది.

ఇప్పటిప్రణాళికవల్ల రాయలసీమలో కరవు సంభవించిన ప్రాంతాలప్రజలకు ప్రయోజనమేమీ చేకూరదనీ, అందువల్ల కొర్తికనుమను నీళ్ళమును కూడా కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టులో చేర్చవలసినదనీ పండిట్ నెహ్రూను అభ్యర్థించడమైనది.

బొంబాయి టెస్టు

బొంబయి, డిశంబరు 16: ఇంగ్లండు జట్టు ఈ గోజు ఆతమ మొదటి ఇన్నింగ్సులో టి విరామసమయానికి 8 వికెట్ల నష్టానికి 210 పరుగులుచేశారు.

బయాక్సు ఫ్లెక్సిబుల్ షాఫ్టు ఎక్విప్‌మెంటు
అన్ని పరిశ్రమలకు
అన్ని సైజుల బాయిలరు. ట్యూబులర్ ప్లాంట్లు ఎకనమైజర్లు ఎయిర్‌హీటర్లు, ఎవాపరేటర్లు, కండెన్సర్లు, ఓడలు, పవర్ స్టేషన్లు, ఆయిల్ రిఫైనరీలు, పెట్రోస్టిల్, జూట్ & పులేకామిల్లులు, షుగర్ ఫాక్టరీలు వగైరాలలోనిఅటువంటి ప్లాంటులన్ను డిస్మాంటిలింగ్ చేయుటకు పరికరములతో దొరకును గ్రైండింగు, వైర్ బ్రషింగ్, డ్రిల్లింగ్, పాలిషింగ్, తుప్పుతీసివేయుట, పౌండరీలో పిలింగు, మొదలైన పెద్దపాపు పనులకు దీనిని ఉపయోగింపవచ్చును.
ఫ్లెక్సిబుల్ షాఫ్టు, బ్రష్‌లు
JAYEMS ENGINEERING CO.,
41, LINGHI

"హైద్రాబాద్ వ్యవసాయ సమస్య త్వరలోనే పరిష్కారమవుతుంది"

"కమ్యూనిస్టు హింసాప్రపూరితమైన గతాన్ని విస్మరించి భవిష్యదభ్యుదయానికి కృషిచేయండి"

తెలంగాణా ప్రజలకు పండిత నెహ్రూ ఉద్బోధ: వరంగల్ ఉపన్యాస పాఠం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

వరంగల్లు, డిశెంబరు 15: భారతి జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు పండితి జవహర్‌లాల్ నెహ్రూ ఈ ఉదయం ఇక్కడి బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, హైద్రాబాదు వ్యవసాయ సమస్య త్వరలోనే అందరికీ సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని అన్నారు. తెలంగాణాలో కమ్యూనిస్టుల హింసాకాండ అంతమైనది గనుక, వారి గత ప్రవర్తనను, ప్రజలు మరచిపోవాలని నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

"నిర్మాణ కార్యక్రమంలో, భారత దేశం అభ్యుదయపథాన పురోగమిస్తున్నది. ఈ పురోభివృద్ధి వేగాన్ని చట్ట విరుద్ధమైన అనాగరికమైన చర్యలతో అరికట్ట ప్రయత్నించేవారంతా, భారత జాతీయ శ్రేయస్సుకు శత్రువులే" అని హెచ్చరించారు.

దాదాపు లక్ష మంది ప్రజలు పాల్గొన్న యీ మహాసభ, ఉస్మానియా హైస్కూలు ఆవరణలో జరిగింది. ఆవరణయావత్తు జనంతో క్రిక్కిరిసిపోయింది. ఇంకా అనేకమంది ప్రజలు, నెహ్రూ దర్శనం లభించగల ప్రతి ఎత్తైనచోటుకూ ఎగబ్రాకారు.

ఈ మహాసభకు హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు దిగంబరరావుబిందూ అధ్యక్షతవహించారు.

నెహ్రూ ఆగమనం

అధ్యక్షుడు నెహ్రూ, శ్రీమతి పండిట్‌తో కలసి సా॥ గం. 12 ని॥ లకు ఉస్మానియా మానమూరు చేరారు.

అధ్యక్షుడు బిందూ, తీర్థ, హైద్రాబాద్ మేయర్ పుల్లారెడ్డి, వరంగల్ మేయర్ మాడపాటి రామచంద్రరావు యింకా అనేక ప్రముఖులు స్వాగతమిచ్చారు. ఆ తరువాత నెహ్రూకు పూలదండలు, నెహ్రూకు పూలమాలలు బిందూగారు, పండితి నెహ్రూ, అహ్వాన సంఘసభ్యులకు పరిచయంచేశారు. ఈ సంఘంలోని సభ్యులు. బొమ్మకంటి సత్యనారాయణ, రాజలింగం, సిద్దంపెట్టి రామనాథం, మృత్యుంజయం, కొండూరు రామలింగం. సిన్నా చంద్రశేఖరం, ఉదయగిరి రాజేశ్వరరావు, హయగ్రీవాచారి, చెరుకు కొంతియ్య, శ్రీరామచంద్రమౌళి, డా॥ మూర్తి డా॥ రామమోహనరావు, కాళోజీ రామేశ్వరరావు, పోజారి వెంకట్రావు, త్రివాతిరెడ్డి, కనకరత్నమ్మగారలు. విమానాశ్రయం వద్ద తన దర్శనార్థం చేరిన అసంఖ్యాక ప్రజల ప్రేమాదరాలను కైమోడ్పుతో స్వీకరిస్తూ, టాపులేని కారులో విమానాశ్రయం నుంచి నెహ్రూ బయలుదేరారు. తివాకారు ఎంట పరుగిడుతున్నవారు, కారుచక్రాల క్రింద జారిపడి పోతారేమోనన్న ఆదుర్దాతో, వారందరిని, ప్రేమ పురస్సరంగానే నెహ్రూ మందలించి, త్రోవపొడుగునా వేనవేలు స్త్రీలు, పురుషులు, తమ నాయకుని చూచి, ఆనందాతిరేకంతో జయధ్వానాలు చేశారు. తన దర్శనార్థమై దారికిరు వైపులా బారులు తీర్చి నిలచిన ప్రజాసమూహాన్ని చూచి, ఉల్లాసాతిశయంతో నెహ్రూ వారిపై పూలను వెదజల్లారు. వరంగల్లు పట్టణం యావత్తు తీర్థప్రజ చేరిన ఒక మహా తిరుణాలవలె కన్నుల పండుగగా ఉన్నది. పట్టణ పరిసర ప్రాంతాలన్నీ ఖాళీయై, ఆజానుభా అంతా భారతి జాతీయాధినేత దన్నిధికి కదలివచ్చింది. వీధుల కిరువైపుల పురుషులు గోడలవలె బారులుతీర్చి నిలచున్నారు. ముఖరం జాహిరోడ్డున రెండంతస్తుల మేడలన్నీ స్త్రీజనంతో కిక్కిసమగ్రహంతో నిండిపోయాయి. నెహ్రూ సంతోషం పట్టలేక వారందరిపై పూలు విసిరారు. దీనితో, బందోబస్తులో నిమగ్నమైన పోలీసువారికి కొంత చిక్కు కల్గిందికూడా. ఈమహాజనం ఎంతో అంచనా వేయడంగూడా అసాధ్యమే.

పూలు వెదజల్లడంతో ఖాళీయైన మోటారు పుటలో అన్నట్లు, కొన్ని చోట్ల ప్రజలు కారు ఆపి, పూలమాలలు వేశారు. మానమూరునుండి హనుమకొండవరకూ ఉన్న 12 మైళ్ల దూరం, పూలజల్లులతో, అసంఖ్యాక ప్రజల ఆనందాతిరేక ప్రదర్శనలతో నిండి ఉన్నదంటే అతిశయోక్తి కాదు.

నెహ్రూ ఉపన్యాసపాఠం

ఉస్మానియా హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో నెహ్రూ యిలా ఉపన్యసించారు: (ఈ ఉపన్యాసమును సంగ్రహంగా 15 తేదీ పత్రికలోనే ప్రచురించాము.)

"నేను వరంగల్లు రావడం యిదే మొదటిసారి. ఇటీవల హైద్రాబాద్ వచ్చాను కాని అక్కడియైనా కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో రాలేదు. హైద్రాబాద్‌కైనా, ప్రభుత్వ పరిమీదనే వచ్చాను. ఇంతకు ముందే, యిచటికి రానందుకు క్షమించండి. ఇప్పుడైనా, కేవలం కాంగ్రెసు అధ్యక్షుడి హోదాలోనే రాలేను. ఇంకా కొంత స్వేచ్ఛగా చెప్పాలంటే, నేను కేవలం ఒకవారిలాగానే వచ్చానన్నా. నేను ప్రజలతో కలిసి, చాలా కాలంగా ఒకమహాయాత్రలో పాల్గొంటున్నాను. ఆ యాత్రలో, మనం ఒక మజిలీ చేరుకొన్నాము. ఆ మజిలీ స్వరాజ్యమే. అంతితో మన యాత్ర పూర్తిగాలేదు.

వచ్చే ఎన్నికలలో మీరెలా ఓటు చేయాలో బోధించాలనే ఆదుర్దా నాకేమీ లేదు. జాతి అభివృద్ధి చెందాలంటే, ముందుగా ప్రజల అభివృద్ధి పొందాలి. స్వరాజ్యం రావడంతోనే మన అభ్యుదయానికి అనేక అవరోధాలు వచ్చిపడ్డాయి. దేశ విభజన మూలంగా, జనాభాలో విశేషభాగం ఇండియానుంచి, పాకిస్థానుకు వెళ్లడం, పాకిస్థాన్ నుంచి ఇండియాకు రావడం సంభవించింది. మతిమాత్మ్య మనేది, ఆనేక శతాబ్దాలుగా, మన శ్రేయస్సుకు అభివృద్ధికి హానికరంగా ఉన్నది. అందుచేతనే మతితత్వానికి అవకాశంలేని, లౌకిక ప్రజాస్వామ్య ధర్మబద్ధమైన రాజ్యాంగ చట్టాన్ని నిర్మించుకొన్నాము. ఆపిమ్మట చిన్న చిన్న స్వతంత్రప్రభుత్వాలను నిర్మూలించవలసి వచ్చింది. భారతి జాతిని బలీయమైనదిగా చేయాలన్నా, ఆసేతు హిమాచలము ఉన్న భారతి ప్రజలలో తామంతా ఒక్కటే, ఏకజాతీయులమే అన్న గాఢమైన విశ్వాసాన్ని కల్పించాలన్నా, చిన్న చిన్న స్వతంత్ర సంస్థానాలను భారతావనిలో సంఘటిత పరచడం, విలీన మొనర్చడం అవసరం. ఈ మహా ఉద్యమంలో, హైద్రాబాద్ కొంతకాలం మనల్ని యిబ్బంది పెట్టింది. యిప్పుడా సమస్య తీరిపోయింది. మనం అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే ఏ మతివల్ల మన ప్రభుత్వం దెబ్బ తినకుండా స్వాతంత్ర్య ఫలాన్ని అనుభవించాలంటే, మనం యావన్మందీ మన విముక్త ధర్మమేదో, మన బాధ్యత యేదో గ్రహించడం అవసరం.

స్వాతంత్ర్య మహా యాత్రలో, బాపూజీ నాయకత్వాన మనం చేరుకున్న మొదటి మజిలీ నుండి యిక రెండవ మజిలీకి చేరుకోవాల్సి ఉన్నది. లేమిడిని, తిదితర కష్టాలను నిర్మూలించుకోవడమే యీ రెండవ మజిలీ. మన దేశం విశాలమైన దేశమే. అయినా క్షుద్ర దారిద్ర్యంతో అలమటిస్తు ప్రజకోటి మనపై ఆశ పెట్టుకొని నిరీక్షిస్తోంది. స్వాతంత్ర్య సముపార్జనకై మనమంతా ఐకమత్యంగా వ్యవహరించాము. అదే విధంగా, దేశాభివృద్ధి విషయంలోగూడా మనం చేయి చేయి కలిపి ఐకమత్యంగా కృషి చేయాలి. స్వాతంత్ర్య సముపార్జనకై మనమంతా ఏకమైనా, ఒక కాంగ్రెసు అనే ఒక మహా సంస్థను సృష్టించాము. ఆ మహా సంస్థ ద్వారా దేశశ్రేయస్సుకు కృషి చేశాము. ఆ మహాసంస్థ తిరుగుల అశేషత్యాగాలు చేశాము. అనేక యిక్కట్ల ననుభవించాము. కాంగ్రెసు రూపంలో మహత్తరమైన ప్రజాశక్తిని సృష్టించాము. ప్రపంచంలో ఎక్కడా ఏ దేశంలోనూ సైన్యము బలీయమైన శక్తిగా పరిగణింపబడడం లేదు. ఏ దేశంలోనైనా ప్రజలే, ఆ దేశంయొక్క నిజమైన బలము. మనమంతా, ఆ మహాసంస్థ అండన నిలబడుతూ, దేశాభివృద్ధి బాధ్యతలో నిర్వహణకు పూనుకొన్న వారికి చేదోడై వారిని బలపరచాలి. దేశానికి ఏవిధంగా మంచిసేవ చేయగలనా అనే నేను సర్వదా వ్యవహరిస్తూంటాను. ఇది ఎన్నికల సమయమే కావచ్చు. అయినా, ఎల్లప్పుడు నా ఆలోచన, ఐకమత్యాన్ని పెంపొందించడం, దేశాన్ని అభివృద్ధి చేయడం ఇదే నా ఆశయం. కొన్ని దుష్టశక్తుల ప్రాబల్యంవల్ల కాంగ్రెస్ పటిమ తగ్గి చాలవరకు దుర్బలమైనమాట నిజమే. అయినా ఈ బాధ్యాన్ని నిర్మూలించుటకు ప్రయత్నిస్తూనే ఉన్నాము. కాంగ్రెసు ఒక పెద్ద సంస్థ. హిమాలయాలనుంచి కన్యాకుమారివరకు, బహువిధ జీవితాలను నేను చూస్తున్నాను. అయితే ఈ ప్రజల జీవితపద్ధతులు, ఆచారాలు భిన్నమైనవిగా కన్పించినా, వారి ఆదర్శము లక్ష్యము ఒకటే. ఇదివారు పూర్తిగా తెలుసు.

మనదేశ అనైక్యతకు మన దుర్బలానికి మరో కారణం ఉన్నది. అది రాష్ట్రతత్వం ఈ క్లిష్టసమయంలో, రాష్ట్రాల పునర్విభజన వివేకవంతమైన పనికాదు. ముందుమనమధ్యలు చక్కబెట్టు కొనవలసి రాష్ట్రపునర్విభజన ఊసు ఎత్తకూడదు. ఆఉద్యమాన్ని ప్రోత్సహించ తగదు.

సంస్థానవిచ్ఛిత్తికి ఆందోళనజరపాలని పురికొల్పేచర్యలను మీరేమాత్రమూ పట్టించుకోవద్దు."

కమ్యూనిస్టుల విషయం ప్రస్తావిస్తు నెహ్రూ యిలాఅన్నారు:

"ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు మహాపరాధకరమైన చర్యలకుదిగారు. ఈ ప్రాంతాలలో కమ్యూనిస్టుల హింసాకృత్యాలు, హత్యలు మీకు తెలియనివి కావు. ప్రభుత్వం యీ హింసాచర్యలను సహించదు. ఇవన్నీ దేశాభ్యుదయానికి అవరోధము కల్పించడానికి తలపెట్టినదర్యాలే. మనపురోభివృద్ధికి అవరోధము కల్పించేవారు, మన జాతీయశ్రేయస్సుకు శత్రువులే. జమీందారీలను రద్దుపరుస్తామని కాంగ్రెసు యిదివరకే స్పష్టంగా చెప్పింది. జమీందారీ రద్దుకార్యక్రమాన్ని అమలు పరచడంలో విలంబ నేమీ లేదు. మనం అభ్యుదయపథాన పురోగమిస్తున్నాం. ఈ అభివృద్ధికి అంతరాయం వాటిల్లగూడదు. సహకార సేద్యం లో కాంగ్రెసుకు నమ్మకమున్నది. ఆ రకమైన సేద్యాన్ని అమలుపరచాలనే సిద్ధాంతానికి మనం కట్టుబడివున్నాము. అయితే, యీలాగా కొందరు తుపాకీ, కత్తులు చేబట్టి హింసాపద్ధతులకు దిగితే దేశంలో శాంతి మృగ్యమౌతుంది. ఆభ్యుదయం అసాధ్యమౌతుంది. ఏమైనా, యీ ప్రాంతంలో కమ్యూనిస్టులు హింసాచర్యలను విరమించుట సంతోషం. గతాన్ని మరచిపోదాం. నూతన జీవితాధ్యాయాన్ని ప్రారంభిద్దాం. మనం శక్తిసంపన్నులం కావాలంటే, కష్టభూయిష్టమైన గతాన్ని మనం మరచిపోవాలి. దుర్బలులైనవారెవరూ యదార్థమైన సౌఖ్యాన్ని సాధించలేరు." అని నెహ్రూ తమ ఉపన్యాసాన్ని ముగించారు.

నెహ్రూ ఉపన్యాసానంతరం, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, 50 నిముషాలపాటు ప్రసంగిస్తూ, ప్రజలంతా స్వరాజ్యం తెచ్చిపెట్టిన కాంగ్రెసుకు ఓటుచేయాలని విజ్ఞప్తిచేసింది.

సర్దార్ పటేలుకు నెహ్రూ జోహార్లు

వరంగల్లు, డిసెంబరు 15: భారతి జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు యీరోజుదయం యిచట బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ఏవిధమైన అభ్యుదయాన్ని సాధించాలన్నా, దేశసుస్థిరత, జాతీయైక్యత అవసరమన్నారు. ఈ సందర్భంలో, వివిధ స్వదేశసంస్థానాలను విలీనంచేసి, దేశఐక్యతాకృషిలో అనుపమాన విజయాన్ని సాధించిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ప్రసక్తి తెచ్చి ఆయనకు నెహ్రూ అంజలిఘటించారు. సర్దార్ పటేల్ విషయం చెబుతున్నప్పుడు, నెహ్రూకు కళ్లనీళ్లు పర్యంతిమైంది. "ఇవాళ సర్దార్ వల్లభాయ్ పటేల్ చనిపోయిన రోజు" అని అంటూ భారతదేశ ఐక్యతకు విశేష కృషి చేసిన మహనీయుడు అస్తమించినందుకు నెహ్రూ చాలా విచారం వెల్లడించారు. దేశఐక్యతా విషయంలో సర్దార్ పటేల్ అడుగుజాడలనే తాను అనుసరిస్తానని నెహ్రూ అన్నారు.

(స్వ. వి.)

రాయచూర్‌కు నెహ్రూ ఆగమనం

రాయచూర్, డిశెంబరు 16: అఖిల భారతకాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ ఈ ఉదయం 10-40 గంటలకు హైదరాబాద్ నుంచి విమానంలో రాయచూర్ చేరారు. శ్రీమతి విజయలక్ష్మి పండిట్, హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిందూ, ముఖ్య మంత్రి వెల్లోడీ, హైద్రాబాద్‌నుంచి పార్లమెంటు సభ్యులు శ్రీమతి పద్మజ నాయుడుగారలు నెహ్రూతో ఇక్కడికి వచ్చారు. కన్నడభాషాప్రాంతమయిన రాయచూర్‌కు నెహ్రూ రావడం ఇదే ప్రథమం.

రాయచూరులో జరిగిన బహిరంగ సభలో నెహ్రూ ప్రసంగిస్తారు. తిరువాత ఔరంగాబాదు వెళ్లుతారు. అక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రేపు ఉదయం ఔరంగాబాదునుంచి అక్కోలాకు ప్రయాణమవుతారు.

భాషా రాష్ట్రాలు: నెహ్రూ వివరణ

(1-వ పేజీ తరువాయి)

సమస్యలను గురించీ, వివిధ రాజకీయపక్షాల విధులను గురించీ, వోట్లువేసే ముందు వోటర్లువివేచనాశక్తితో లెస్సగా ఆలోచించవలసిన అవసరాన్ని గురించీ ఆయన తన ప్రసంగంలో సవిస్తరంగా ముచ్చటించారు.

సభారంభం కాగానే మొట్టమొదట శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచ దృష్టిఅంతా మన దేశంలోని యీ ఎన్నికలమీద కేంద్రీకరించి యున్నదనీ, అలవాడు స్వాతంత్ర్య సమరసమయంలో చూపిన సమైక్యతనే యీ వాడుకూడ చూపడం ప్రజల భాగ్యమేనున్నదనీ, సత్యాహింసలనే మహోన్నతి సిద్ధాంతాలకు కాంగ్రెసు కట్టుబడిందనీ, వాటిని అనుసరించే అది స్వాతంత్ర్యసిద్ధి పొందగలిగిందనీ, ఇకముందు వాటినే అంటిపెట్టుకొని భారతదేశం ఎంతమట్టుకు అభ్యుదయం సాధించగలదో చూద్దామని ప్రపంచమంతా తీక్షణదృష్టితో ఎదురు చూస్తున్నదనీ చెప్పింది.

నెహ్రూ ప్రసంగం

తరువాత జవహర్‌లాల్ నెహ్రూ లేచి, సభ్యులతో ఉత్సాహోత్తేజాలు పురికొల్పడానికై, తనతో పాటుగా ఏకకంఠంతో అందరూ 'జైహింద్' నినాదం ముమ్మారు చేయవలసిందిగా సభ వారిని కోరారు. అటుపిమ్మట ఉపన్యాసం ప్రారంభించారు.

"స్వాతంత్ర్య సమరంలో కలకాలమూ జ్ఞాపకముండిపోయే పాత్ర వహించిన కాంగ్రెసు తానుతలపెట్టినచరిత్రాత్మకమైన మహాధ్కార్యాన్ని సాధించితీరింది. కాని, దేశంలో సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యస్థాపన అనే పనిమాత్రం అది యింకా పూర్తి చేయవలసివున్నది. ఏవో కొన్ని అంతిరంగమైన కక్షులవల్ల కాంగ్రెసు యీనాడు కొన్ని యేండ్లక్రితం ఉన్నంత బలిష్ఠంగా లేకపోతే లేకపోవచ్చుగాని, ఇప్పటికీ అది దేశంలో అన్నింటికన్నా గొప్పశక్తి సంపన్నమైన సంస్థగానే చెలుగొందుతున్నది. అది దేశాన్ని అన్ని కష్టాలనుంచీ గట్టెక్కించి, ఇతోధికమైన ఐకమత్య స్థాపన ద్వారా అభ్యుదయపథంవైపు అక్షరాలా దానిని నడిపించుకొని పోయి తీరుతుంది.

ఇప్పుడీ పర్యటనకు నేను పూనుకోవడం కేవలమూ ఒక్క ఎన్నికల ప్రచారం కోసమే కాదు. భారత ప్రధానిగా 'కొత్త ఖైదు'లో చిక్కుకొని కొన్ని యేండ్లుగా ప్రజలనుంచి దూరమై పోతానే అన్న విచారం నన్ను చాలా నాళ్లనుంచీ అలముకొన్నది. ప్రజలతో నాకుగల ఆహార్ అనుబంధాలను తిరిగి యథాప్రకారం సంపాదించుకొని, ప్రజాహృదయాలు ఎట్లున్నాయో చూచి పోవడానికైకూడా యీ దేశ సంచారానికి నేను సమకట్టాను.

సంస్థాన విభజన

భాషల వారీగా హైదరాబాదును విభజించడం నాకెంతో మాత్రమూ ఇష్టం లేదు. సరియైన అదను వచ్చినప్పుడు ప్రజలే ఈ విషయం నిర్ణయిస్తారు. భారత దేశ విభజన మూలాన దాపరించిన బెడదలను ఇప్పటికింకా నేను మరచిపోలేకుండా ఉన్నాను. అని యిప్పటికింకా నాకుండెలో గాలమై గుచ్చుతూనే ఉన్నాయి. ఇప్పటి యీస్థితిలో, యీవిభజన వేరే తలపెట్టిఉన్న స్థితికి భంగం కలిగిస్తే, మరి తలచించుకొన్నా తీరరాని క్లిష్ట సమస్య లెన్నో బాధునుంచి అక్కోలాకు ప్రయాణమవుతారు.

తమిళనాడుకు రాజాలసని నెహ్రూ

హైద్రాబాద్, డిసెంబరు 15:— ఎన్నికలముందు తమిళనాడు పర్యటించజాలనందుకు విచారిస్తున్నానని, అయినా ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులను గెలిపించండని, కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ, తమిళనాడు ప్రజలకు సందేశంపంపారు.

"ఎన్నికలనిమిత్తం తమిళనాడులో పర్యటించజాలనందుకు నేను చాలా విచారపడుతున్నాను. కాని దేశమంతంటా అందరూనన్ను పర్యటననిమిత్తం ఆహ్వానిస్తూ వ్యవధిలేకుండా చేస్తున్నందున, తమిళనాడు గూడా నా పర్యటన కార్యక్రమంలో చేర్చలేకపోయాను. మిత్రులయిందుకు క్షమిస్తారని, తమిళనాడుప్రజలు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపిస్తారని ఆశిస్తున్నాను.

నీలం సంజీవరెడ్డిగారి పర్యటన

మద్రాసు, డిశెంబరు 15: ఆంధ్రదేశంలో నెహ్రూ పర్యటనకు అవసరమయిన ఏర్పాట్లు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు దీనుక కార్యక్రమాన్ని అనుసరించి పర్యటిస్తున్నారు.

డిశెంబరు 18— వుదయం. వరసారావుపేట, మధ్యాహ్నం. గుంటూరు 19—విజయవాడ 20—ఉ. ఏలూరు, మ. తాడేపల్లిగూడెం 21—ఉ. రాజమండ్రి, మ. కాకినాడ 22—ఉ. అనకాపల్లి మ. విశాఖపట్నం 23—మద్రాసు 25— చెంగల్పట్టు నెహ్రూకు స్వాగతమిస్తారు.

ప్రభుత్వోద్యోగుల జీతాలు

విమర్శలకు నెహ్రూసమాధానం

హైద్రాబాదు, డిశెంబరు 15:— కాంగ్రెసు అధ్యక్షుడు పండితి నెహ్రూ యీ రాత్రి యిచటప్రతికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రభుత్వోద్యోగుల జీతాలు చాలా ఎక్కువగా ఉన్నాయిలన్న విమర్శకు సమాధానం చెబుతూ ఇలాఅన్నారు:

"ప్రస్తుతం మనదేశంలో ప్రభుత్వోద్యోగులుమాత్రమే గాదు, పారిశ్రామిక యజమానులు, న్యాయవాదులు యిత్యాదులైనవారున్నారు. ప్రభుత్వోద్యోగుల జీతాలు, కొందరు అనుకుంటున్నంతి ఎక్కువఅని నేననుకోను. 1931 లో కాంగ్రెసు ప్రభుత్వోద్యోగి జీతం గరిష్ఠపరిమాణం రు. 500 ఉండాలని సూచించింది. ఇప్పటి ధరలు, జీవపరిమాణం, పన్నులభారం యివన్నీ ఆలోచించిచూస్తే, ఆనాటి 500 రూ. యిప్పుడు 1500 లేక 2000 రూ. లకు సమానమవుతుంది. ఆదాయంపన్నుమాపివేస్తూ, నామటుకు నాకు 1950 రూ.లు చెతికివస్తుంది. అద్దెలేకుండా యిల్లుఉన్నమాటనిజమే నమకోండి. పబ్లిక్ సర్వీసు కమీషన్ 3 వేల రూ.లు గరిష్ఠపరిమాణంగా నిర్ణయించి, జడ్జీలు, తిదితర ఉన్నతోద్యోగులు మాట అటువున్నా, సీనియర్ సివిల్ ఉద్యోగులకే చాలా ఎక్కువ జీతాలు యివ్వవలసివస్తున్నది. ఇక్కడున్న విదేశీ సివిల్ ఉద్యోగులు అనువైన హోదాలు యివ్వాల్సి ఉన్నది. బ్రిటిషుప్రభుత్వ హయాంలో స్పష్టమైన హోదాలు యిచి. ఆ తరువాత యివన్నీ, భారతరాజ్యాంగంలో పొందుపరుపబడినాయి. అయితే యీ హోదాలు బహు కొద్దిమందికే వర్తిస్తాయి. వీరి సంఖ్య నానాటికి తగ్గుతూందికూడా. భారత రిపబ్లిక్ అధ్యక్షుడి జీతంగురించి, రాష్ట్రాలగవర్నర్ల జీతంగురించికూడా కొంత విమర్శ ఉన్నది. దేశగౌరవప్రతిష్టలకు హోదాకు అధ్యక్షుడు చిహ్నప్రాయుడు. అయితే, ఆ హోదాకు తగినంత పెద్ద జీతాలు ఉండాలని నేననుకొని, ఆయన ఆ హోదాలో విధాలాలు ఆపివ్వడంసహా, ఆయన రకరకాలైన పనులు చేయాల్సి ఉంటుంది. తన ప్రతిష్ఠను, హోదాను కాపాడుకోవలసినంతితీతం ఆయనకుయివ్వాలని నా ఉద్దేశ్యం. అధ్యక్షుడుగా ఆయనకొన్ని అలవెన్సులుగూడా ఉంటాయి. అంతితీతంఉండవలసరంలేదు. తిగ్గించాలి.అని ప్రజల అంటారా, యథేచ్ఛగా వారాపనిచేయవచ్చు. అయితే అంతిమాత్రంచేత దేశఆర్థికస్థితిబాగుపడుతుందా, లేదు. మన రిపబ్లిక్ అధ్యక్షుని జీతం, మిగతా దేశాధిపతుల జీతాలతో పోల్చి ఇస్తే చాలతిక్కువ ఆదాయ పన్ను లేకుండా ఆయనకు 5 వేల రు. మాత్రమే వస్తుంది. కాబట్టి ఆదేమీ పెద్ద జీతమని నేననుకోను. అలాగే ప్రభుత్వోద్యోగుల జీతాలు హెచ్చుగా ఉన్నాయని గూడా నేననుకోజాలను. అయితే తగ్గించడానికి అవకాశం ఉంటే తగ్గిస్తాము.

మరో ప్రశ్నకు సమాధానం చెబుతు ఎన్నికలు పూర్తి అయ్యేంతి వరకూ ప్రెస్ కమీషన్‌ను యేర్పాటు చేయమని నెహ్రూ చెప్పారు.

కొలంబో పథకంలో బర్మా పాల్గొనే సమస్య

రంగూన్, డిశెంబరు 15: "బర్మాకు ఏదైనా ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నటయితే ఇటీవల బ్రిటన్ పంపిన ఆహ్వానం అంగీకరించి బర్మా కొలంబో ప్రణాళికలో చేరుతుం"దని ప్రధాన మంత్రి థాకిన్‌నూ వేడిక్కడ ప్రకటించారు. బర్మా మంత్రివర్గ అధ్యక్షుడుండలి ఈవిషయాన్ని శ్రద్ధతో పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ఐక్యతను పొందించడానికి మేము దృఢ నిశ్చయులమై యున్నాము.

కాంగ్రెసు తన విధానాలను మార్చుకొన్నదనడం శుద్ధ పొరబాటు. జమీందారీలనూ జాగీర్దారీలనూ తొలగించాలని కాంగ్రెసు ఏనాడో 20 ఏండ్లక్రిందట తన విధానంగా నిశ్చయించింది. అధికారానికి రాగానే దాని మీద అది నిలుపుకొన్నది. తాను చాటిన విధానాల కన్నింటికీ పొల్లుపోకుండా అంటిపెట్టుకొని యుండటానికి కాంగ్రెసు నిశ్చయించుకొన్నది. అయితే, వాటిని అమలు జరపడంలో ఆచరణరూపాన వచ్చే కష్టాలను ప్రజలుమరచిపోరాదు. బయటి సహాయ మేమీ లేకుండానే కొందరికి సమస్యగా భారతిప్రభుత్వం తీర్చిన పద్ధతి అది సాధించిన విజయాల్లోకల్లా గొప్పది.

దేశంలోని ఆర్థిక పరిస్థితులను నిష్పాక్షికంగా గమనించినప్పుడు ప్రజాబాహుళ్యం సరియైన జీతానికీ, గుడ్డికూ, వసతికీ పొరకార్యాలు లేక అవస్థపడుతుండగా ప్రధానిత్వం వహించి వుండడం వారికి చాలా లజ్జాకరంగా ఉన్నది. కనుకనే నేను ఆర్థిక సమస్యలకుచాలా ప్రాముఖ్యమిచ్చాను. ఈ ఆర్థికవస్తుల పరిష్కారంలో పంచవర్ష ప్రణాళిక పరమోపాయమయింది."

అని గంభీరంగా ఉపన్యసించి, ఈ తిరుణంలో ప్రజల కర్తవ్యాన్నిగురించి ఉద్బోధించారు.

జయజయ ధ్వానాలతో సభ ముగిసింది. నెహ్రూ విధికి బయలుదేరంలో లక్షరూపాయలు వసూలైనట్లు రిపబ్లిక్ మంత్రి బి. రామకృష్ణరావుగారు ప్రకటించారు. కేకరించదలచుకొన్న గరిష్ఠ మొత్తం అయిదు లక్షలనీ, జిల్లాలలో వసూలైన మొత్తాల వివరం తిరువాత తెలుపుతామనీ చెప్పారు.

కన్నతండ్రికి భారమైన పసిబిడ్డ

మదరాసు, డిసెంబరు 16: ఇవ్వాళ తెల్లవారుఝామున ఎవరో 3 నెలల పసిబిడ్డను జనరల్ ఆస్పత్రిలో వచ్చి పోయేరోగుల ఆస్పత్రి వద్ద విడిచి వెళ్లారు. ఆబిడ్డపక్కన ఒక ఉత్తరం ప్రాసి వుంది. అరవంలో వున్న ఆ వుత్తరం బహుశా ఆ బిడ్డ తండ్రే వ్రాసి వుంటాడని అనుకుంటున్నారు. బిడ్డతల్లి 4 నెల్ల క్రితం చనిపోయిందనీ పోషించే దిక్కులేదనీ ఏదైనా హాస్టల్లో బిడ్డను పెంచి పెద్దచేయాలనీ ఉత్తరంలో వున్నదట. బిడ్డ పేరు యమున అని కూడా అందులో వ్రాయబడింది.

కాంగ్రెసు ప్రాథమికసభ్యులను చేర్చుకునే వ్యవధి పొడిగింపు

లక్నో, డిసెంబరు 15: ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక వర్గంవారి అభ్యర్థనపై కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్చుకొనడానికి ఉన్న వ్యవధిని 1952 ఏప్రిల్ 30 వరకు పొడిగించటానికి కాంగ్రెసు అధ్యక్షుడుపండితి నెహ్రూ అంగీకరించారు. ఈ ఏడాది డిసెంబరు 31 వరకు మాత్రమే ప్రాథమిక సభ్యులను చేర్చుకొనడానికి మొదటనిర్ణయం జరిగినది.

నెహ్రూపై ధర్నా ఫిర్యాదు

అలహాబాద్ మేజిస్ట్రేటు కోర్టువేత

అలహాబాదు, డిసెంబరు 14: బోపాలులో చేసిన ఉపన్యాసంలో పండితి నెహ్రూ తనకు అప్రతిష్ఠ తీసికొనివచ్చేమాటలు మాట్లాడారని పండితి నెహ్రూతో పోటీచేస్తున్న ఎల్. జి. ధర్నా దాఖలుచేసిన ఫిర్యాదును అలహాబాదు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు నేను కోర్టివేశాడు. పండితి నెహ్రూ ఉపన్యాసాన్ని ప్రచురించిన నేషనల్ హెరాల్డుపైకూడ ధర్నా ఫిర్యాదు చేశాడు.

సవరణ

1951 డిశెంబరు 7 వ తేదీ ఆంధ్రపత్రిక 6 వ పేజీలో చిత్తూరు నియోజకవర్గము ఎన్నికకు సంబంధించి వెలువడిన రెండుప్రకటనలలో దిగువ సవరణలు గమనింపవలెను.

మొదటి ప్రకటనలో:

1. "ఎన్నిక నిమిత్తము అభ్యర్థుల ఆభ్యర్థనూచి" అను ఉపశీర్షిక లేనట్లు భావింపవలెను.

2. కట్టకడపటిపంక్తిలో 'Uncertified' అని ఉన్నది 'Uncontested' అని చదువుకొనవలెను.

రెండవ ప్రకటనలో:

"చెల్లదగిన నామనిర్దేశముల మూచి" అను ఉపశీర్షిక లేనట్లు భావింపవలెను.

టెండరు నోటీసు

తెనాలి మ్యునిసిపాలిటి

ది 31-12-51 తేదీ సాయంత్రం 4 గం॥ల వరకు శ్రీ తెనాలి మ్యునిసిపల్ కమీషనరు గారిచే వేలువేయబడిన టెండర్లు యీ దిగువ నుదహరించిన పనులకు తీసికొనబడును.

టెండరు ఫారంలు మ్యునిసిపల్ ఇంజనీరుగారివద్దనుండి మొదటి పేటంకు రు. 10/-లు చొ॥నను యితర పేటంలకు రు. 1/-చొప్పునను పొందవచ్చును.

పేటం నెం.	పనివివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టువివరము
1.	బలిజపల్లివారివీధి సిమెంటు కాంక్రీటుచేయుట	రు. 55000/-	రు. 2750/-
2.	ఊటబావులు మట్టితో పూడ్చుట	11000/-	550/-
3.	100 R. C. బెంబీలు సప్లయిచేయుట	4000/-	200/-
4.	100 మిషన్‌తో తయారుచేసిన డస్టు బిన్నులు సప్లయిచేయుట	8000/-	150/-
5.	కొంపౌండువాల్సు - సెప్టిక్‌టాంక్ లెట్రిన్లుకట్టుట మరియు తిదితర పనులు	97820/-	4975/-

మున్సిపల్ ఆఫీసు, తెనాలి. ది 7-12-51. } (సం) జి. నాగరత్నం, కమీషనరు.

నేడే ఒకపాలిసీ

విశాఖపట్నంలో 'జలపుష్ప' జలప్రవేశం

సింధియా కంపెనీ నిర్మించిన 8 వ నౌక

బొంబాయి, డిశంబరు 15: సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ నిర్మించిన 8 వ నౌక "జలపుష్ప"కు జలప్రవేశ మహోత్సవం జరుపవలసినదిగా భారత ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి గౌ. శ్రీయుత. వి. గాడ్గిల్‌ను కోరుతూ సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ అధ్యక్షులు శ్రీ ధరమ్‌సే ఖటావ్‌గారు ఇలా విజ్ఞప్తి చేసినారు.

భారతదేశంలో నిర్మింపబడిన ఈ 8,000 టన్నుల 8 వ నౌక జలప్రవేశ సందర్భాన మా ఆహ్వానం మన్నించి ఇచటికి విచ్చేసియున్న మీ కెల్లరకు సింధియా సంస్థ తరఫున నా హృదయ్యాదములను తెలుపుచు హృదయగతి నేడిచటికి వచ్చినందుకు మేము కృతజ్ఞులము. మా ఆహ్వానమును మన్నించినందుకు భారత నౌకానిర్మాణములో వారికిగల గాఢాభిమానమును ప్రకటించినందుకు మేము కృతజ్ఞులము. శ్రీ గాడ్గిల్ గారు నేడిచటికి వచ్చినందుకు మేము కృతజ్ఞులము. మా ఆహ్వానమును మన్నించినందుకు భారత ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి గౌ. శ్రీయుత. వి. గాడ్గిల్‌ను కోరుతూ సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ అధ్యక్షులు శ్రీ ధరమ్‌సే ఖటావ్‌గారు ఇలా విజ్ఞప్తి చేసినారు.

నౌకా నిర్మాణ కేంద్రంలో ఇంతవరకు స్టాండర్డు టైపుని 8000 టన్నుల వరకుల ఓడలు మాత్రమే నిర్మింప బడినవి. కాని ప్రస్తుతం 550 అ.ల వరకును హెడ్ బెయిట్ 16000 టన్నుల వరకును ఉండునంత పెద్ద ఓడలను నిర్మింప నవ కాశమున్నది. మూడవ పెద్ద నిర్మాణం పూర్తి కావటంతో ఈ కేంద్రంలో ఒకేసారి 8 నౌకల నిర్మాణం సాగింపవీలుగలదగుతుంది.

మేము క్రమేణ నిపుణులను అర్ధనిపుణులను, కొత్తవారిని 4000ల మంది వరకు కార్మికులగాన్ని నిర్మించాము. నౌకానిర్మాణం ఒక ప్రత్యేక పరిశ్రమ. దీని ఆధునిక పద్ధతిలో ఇది ఈ దేశానికి క్రొత్త కాబట్టి పారిశ్రామికంగా బాగా ముందుకు వచ్చి అనేక దశాబ్దాలుగా నౌకా నిర్మాణ పరిశ్రమ నెలకొని యున్న ఇతర దేశాలలోని పనివారికున్నంత నేర్పరితనం, అనుభవం ఇక్కడి వారికి ఉండకపోవటం సహజం. అలా ఇక్కడి పనివారికి ఇందుకు కావలసిన ఆసక్తి తెలివితేటలు, తగినంత శీఘ్రంగా పని నేర్చుకోగలిగిన సామర్థ్యం ఉన్నట్లు కనుగొన్నాము. వీరి పనిని విదేశీయ నిపుణులు ప్రశంసించారు. అజమాయిషీ సిబ్బందిలోను, అతి ముఖ్యమైన ఈ పరిశ్రమ శ్రేయస్సును గమనించి ఇంకను శాశ్వతమును, తృప్తికరము నగు విధానము నిశ్చయించుట అవసరము. కాబట్టి ప్రభుత్వం ఒక క్రొత్త నౌకా నిర్మాణపుకంపెనీని స్థాపించుటద్వారా విశాఖ పట్నంలోని సింధియా వారి నౌకా నిర్మాణ వ్యాపారాన్ని స్వాధీనపరచుకొన నిశ్చయించినందుకు నేను మిక్కిలి సంతసించుచున్నాను. ఈ పరిశ్రమ అభివృద్ధి పట్ల మేము సర్వశక్తుల కృషి చేసియున్నాము. దేశం యొక్క ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి గాను దీని ఉత్పత్తి పెంపొందించుటకును విశాల దృష్టితో ఈ ఉన్నత జాతీయ సంస్థ ఇంకను అభివృద్ధి చేయబడ వలెనని మేము హృదయ పూర్వకముగ ప్రార్థించుచున్నాము.

ఈ ఉదయం నేను నిర్వర్తించ వలసిన ఆనందకరమగు విధాన్ని కటిఉన్నది. విశాఖ పట్నంలో ఉన్న, భారతి దేశపు నౌకానిర్మాణాద్యమానికి మూల పురుషుడగు శ్రీ వాల్‌చంద్ హీరాచంద్ గారి విగ్రహాన్ని వైర్‌లెస్ ద్వారా ఆవిష్కరించ వలసినదిగ సింధియా కంపెనీబోర్డు ఆఫ్ డైరెక్టర్లు తరఫున మిమ్ము (గాడ్గిల్ గారిని) ప్రార్థిస్తున్నాను. ముప్పది సంవత్సరాల వెనుకి వీరు శ్రీ నరోత్తం మొరార్జీ, శ్రీ లల్లూభాయ్ శ్యామల్ దాస్, కిలాచంద్ దేవ్‌చంద్ గార్లతో కలిసి సింధియా స్టీంనావిగేషన్ కంపెనీని స్థాపించిరి. 1949 వరకు సింధియాకు సారథియై యున్నారు. అనేక కష్టముల నెదుర్కొని ఈ జాతీయపరిశ్రమకు ఈ కంపెనీకి వీరు చేసిన సేవ ఉత్కృష్టమైనది. అస్వస్థత వలన వీరు నేడు ఈ సమావేశము నలంకరింపజాలక పోయినారు. విశాఖ పట్నంలో శ్రీ వాల్‌చంద్ హీరాచంద్ గారి విగ్రహము పరిష్ఠింపబడియున్నదితిన్నదైన శ్రీ సర్దార్ పటేలుగారు వారిని గురించి, వారి సంస్థను గురించి తెల్పిన ప్రశంసా వాక్యములు పొందుపరుపబడినవి. సర్దార్ వల్లభాయి పటేల్ సింధియా కంపెనీకి చేసిన ఉపకారాన్ని మేము ఎన్నటికిని మరువలేము. వారికి మేము సర్వదా కృతజ్ఞులము.

గాడిల్ మహాశయా! సింధియా నౌకా తరఫునను, వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫునను మిమ్ము నేను విశాఖపట్నంలో, భారతదేశపు ఉక్కుతో నిర్మింపబడిన ఈ 8000 టన్నుల 8 వ నౌకకు నామకరణముచేసి, మీ ఆశీస్సులతో జలప్రవేశము చేయవలసినదనియు, మీ ముందుఉన్న మీట నొక్కి విశాఖపట్నంలో ఉన్న శ్రీ వాల్‌చంద్ హీరాచంద్ గారి విగ్రహమును ఆవిష్కరింపవలెననియు ప్రార్థించుచున్నాను.

శ్రీ వాల్చంద్ హీరాచంద్

శ్రీ ధరమ్‌సే యం. ఖటావ్

గాడ్గిల్ ఉపన్యాసం

శ్రీ ధరమ్సే ఖటావ్, సోదరీ సోదరులారా!

సింధియా కంపెనీవారు నిర్మించిన "జలపుష్ప" జలప్రవేశ సందర్భాన్ని ఏర్పాటు చేయబడిన ఈ ఉత్సవంలో మీ అందరితోనూ కలిసి పాల్గొనే అవకాశం లభించినందుకు నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఉత్సవం బొంబాయిలో గాక ముందు అనుకున్నట్లు విశాఖపట్నంలోనే జరిగి వున్నట్లయితే, ఇంకా ఎంతో ఆహ్లాదకరంగా వుండేది. కాని అంత దూరప్రయాణం చేయడానికి తీరిక లేని కారణం చేత, ఉత్సవాన్ని యిక్కడనే బొంబాయిలో ఏర్పాటు చేయవలసిందని సింధియా కంపెనీవారిని నేను కోరటం జరిగింది. సింధియా కంపెనీవారు ఇంతవరకు 8 వేల టన్నుల ప్రయాణం గల నౌకలు ఏడు నిర్మించారు; ఈ జలపుష్ప ఎనిమిదవది.

బొంబాయికి విశాఖపట్నం ఎంతో దూరం అయినప్పటికీ, నా మనస్సు అంతా ఇప్పుడు విశాఖపట్నంలో జలప్రవేశం చేస్తున్న జలపుష్పమీదనే వుంది. ఇక దేశ కాలమానాల్లో రెండవది అయిన కాలమానం దృష్ట్యా మన మనస్సులు ఇంకా ఎన్నో రెట్లు ఎక్కువదూరమే ప్రసరించుటం సహజం.

ఎన్నో యుగాలు గడిచి అనేక శతాబ్దాలు దాటి విస్మృతమైన మన పూర్వ ప్రాభవాన్ని అంతా తిరిగి మన మనస్సులో గుర్తుకు తెచ్చుకుంటున్నాము. నూతన దేశాన్వేషణ ప్రయత్నంలో, ఐశ్వర్య సాధనాదీక్షలోమన పూర్వులు స్వయంగా నౌకలు నిర్మించి సాహసోపేతంగా సముద్రయానాలు చేసిన రోజులూ, ఆనాటి నాగరికతా మనకెప్పుడు ఈ ఉత్సవ సందర్భాన దృగ్గోచరం అవటంలో ఆశ్చర్యం లేదు. అనేక యుగాలుగా సుషుప్తిలో మునిగి తిరిగి భారతజాతి ఇకనుండి మళ్ళీ జాగరితం కానుతోంది, మన పూర్వ ప్రాభవంతో దీటుకు రాగల సముజ్వలమైన భవిష్యత్తును అందుకుపోతోంది. మన నౌకా నిర్మాణ చరిత్రలు ఇప్పుడొక నూతనాధ్యాయం ప్రారంభమైందని సభాధ్యక్షులు వర్ణించారు. ఈ నూతనాభ్యుదయాని కంతికూ మీసంస్థే ముఖ్య కారణం అనీ, మీసంస్థే లేకపోయినట్లయితే దేశం ఈనాడు ఈస్థితికి వచ్చివుండేది కాదనీ, నేను చెప్పగోరుతున్నాను. నా ఈ ముక్తాలుస్తుతి అయితే అది చాలా అల్పస్తుతి. భారతదేశం లో నౌకావ్యాపార పరిశ్రమకు శ్రీ వాల్‌చంద్ హీరాచంద్‌కు అవినాభావ సంబంధం వుంది. దూరదర్శనుడై, ప్రతిభా సంపన్నుడై నటువంటి ఈ వ్యక్తి ఈ దేశంలో జన్మించి ఉండక పోయినట్లయితే, మనకిపాటికి సముద్రయానం చేయగల్గిన నౌక మచ్చుకు ఒక్కటికూడా వుండేదికాదు. విదేశాల పరిపాలనక్రింద వుండి, స్వదేశీయుల ప్రతిభా సంపదకు మన్నన లేని రోజుల్లో, ఈ హీరాచంద్ ఏకాకిగా ఈ నౌకా వ్యాపారోద్యమాన్ని ప్రారంభించాడు.

10 సంవత్సరాల క్రిందట విశాఖపట్నంలో సింధియా నౌకా నిర్మాణశాలకు శంకుస్థాపన చేసిన వ్యక్తే ఈనాడు స్వతంత్ర భారతావనికి అధినేత అయినాడు. హీరాచంద్ ప్రతిభకు ఆయన కార్యదీక్షకు ఇంతకంటే గురుతు చిహ్నాలు వేరే అవసరం. హీరాచంద్ సాహసస్థయిర్యాలే ఆయన ను అసాధ్యమైన ఉద్యమంలో విజేతను చేశాయి. నౌకా వ్యాపారానికి మూలపురుషుడైన హీరాచంద్‌కు భారతజాతి తరఫున కృతజ్ఞతావందనాలు సమర్పిస్తున్నాను. ఆయన త్వరలోనే ఆరోగ్యం కోలుకొని, స్వజాతీయ ప్రభుత్వమూ స్వదేశ ప్రజలూ తన వాంఛా పరిపూర్తికోసం ఏవిధంగా కృషిచేస్తున్నదీ కళ్లారా చూసి ఆనందించగలడని విశ్వసిస్తున్నాను. భారతప్రభుత్వమూ సింధియా కంపెనీ కలిసి త్వరలోనే ఒక నౌకావ్యాపార కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయబోతున్నదనే విషయం మీకు తెలియనిదికాదు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, స్వదేశ నౌకావ్యాపార సంస్థలతో ముఖ్యంగా సింధియా కంపెనీతో భారత ప్రభుత్వం క్రమక్రమంగా సంబంధబాంధవ్యాలు పెంచుకుంటూ వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది రోజులకే అనగా 1948 మార్చిలో ప్రధాన మంత్రి నెహ్రూ జలఉష జలప్రవేశోత్సవంచేశారు. ఆ ఉత్సవానికి నేనుకూడా హాజరైనాను. ఆ సందర్భంలో నెహ్రూ అన్న ఈ క్రింది మాటలు నా కిప్పటికీ బాగా జ్ఞాపకం ఉన్నాయి. "నౌకావ్యాపార పరిశ్రమకు భారత ప్రభుత్వం తెప్పక సహాయం చేస్తుంది, ఏదిఏమయినా, నౌకా వ్యాపార పరిశ్రమ క్షీణించిపోవటం అనేది జరగనివ్వం" అనిఆయన ఆసందర్భంలో హామీనా ఇచ్చారు. అటుపిమ్మట ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేలు కూడా ఇదేవిధంగా వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం ఇచ్చినప్పటినుంచీ అక్షరశః అమలుజరుపబడుతున్నదని నేను చెప్పగలను. 1948-49 లో, ప్రభుత్వానికి అప్పుగానున్న డబ్బు చిక్కుల్లో, ఈ నౌకా నిర్మాణశాలను కొనివేయటంఅనేది అసంభవమైన ఆలోచనగా కనిపించింది. కాని ఏదోరూపేణా ఈ పరిశ్రమకు సహాయం చేస్తామని హామీ ఇచ్చివున్నాం గనుక, ఖర్చు ఎక్కువైనా సరే నౌకాలను మీరే నిర్మించి ఇవ్వవలసిందని ప్రభుత్వం ఈకంపెనీకి ఆర్డరు ఇచ్చింది.

కాని పరిశ్రమను పోషించడానికని యీ విధంగా ఎప్పటికప్పుడు ఎవోఆర్డర్లు యిస్తూవుండడం కన్నా, పరిశ్రమలో భాగస్వామిగా చేరిపోవటమేసమంజసం అని ప్రభుత్వానికి 1950 నుంచి అనిపిస్తూ వచ్చినది.

ఈ విధంగా పరిశ్రమను తనకంట్రోలు క్రింద తెచ్చుకోవడానికి గూడా వీలవుతుంది. దేశంలో నౌకానిర్మాణ పరిశ్రమను తగురీతిని అభివృద్ధి చేయాలన్నా, ప్రత్యేకం యీ నిర్మాణశాల బాగుపరచాలన్నా, ఇటువంటి పని ఏదో చేయకతప్పదనే నిర్ణయానికి వచ్చి ప్రభుత్వం సింధియా కంపెనీ వారితో ఆ విషయమై రాయబారాలు సాగించింది; ఈ రాయబారాలు ఫలోన్ముఖమై త్వరలోనే కార్యరూపం దాల్చబోతున్నాయని చెప్పటంముదావహంగావుంది.

విశాఖపట్నంలోని నౌకా నిర్మాణశాలను నిర్వహించడానికి సింధియా వారితోకలిసి ఒక కార్పొరేషన్‌ను యేర్పాటు చేయాలనీ, ఈ కార్పొరేషన్‌లో ఎక్కువవాటాలను ప్రభుత్వం కొనివేయాలనీ ఈ రాయబారాల ఫలితంగా నిర్ణయించరిగింది. ఈ నిర్ణయంతో నౌకావ్యాపార చరిత్రలో ఒకనూతన ఘట్టం ఆరంభమైందని చెప్పవచ్చును. ప్లానింగుకమిషన్ రచించిన పంచవర్షప్రణాళిక ముపాయిదాలో, ప్రభుత్వం వచ్చేవిదేశ్యాళ నౌకా వ్యాపారాభివృద్ధికి 12 కోట్ల రూ. లు వెచ్చించాలని సూచించింది; యీ సూచనను అనుసరించి ప్రభుత్వం ఈ 12 కోట్లరూపాయలను విశాఖపట్నంలోని నౌకానిర్మాణశాల అభివృద్ధికి వినియోగించడానికి నిశ్చయించింది. ఈ నిర్మాణశాలను అభివృద్ధిపరచినట్లయితే, భారతీయ నౌకావ్యాపార కంపెనీలకు అరిగిపోయిన పాతనౌకలస్థానే క్రొత్తనౌకలను సప్లయిచేయటమేకాక, అదనపు నౌకాబలాన్ని కూడా నిర్మించటానికి వీలవుతుంది. ప్రస్తుతం నౌకలకు వున్న గిరాకీని బట్టి చూస్తే ఈ విశాఖపట్నం నౌకా నిర్మాణశాలను త్వరత్వరగా అభివృద్ధి చేయటం అవసరం అని తోస్తున్నది. వచ్చే రెండు మూడేళ్ళలో ఈ యంత్రాగారంలో వున్న పెద్దలసంఖ్యను ఏ అయిదుతో లేకపోతే కనీసం వాటిసగం అయినా పెంచవలసి వుంటుంది. అయిదేళ్లు పూర్తి అయేటప్పటికి, ఈ యంత్రాగారం బహుశా అరెర్తులదాకా పెంచబడుతుంది; ఈ విధంగా 6 పెర్తుల సంఖ్య పెంచటంవల్ల నౌకా నిర్మాణ వ్యయం బాగా తగ్గటమే కాక, పని కూడా చకచకా అయిపోతుంది. అప్పుడు రేపులకూ రైల్వేలకు కావలసిన చిన్నరకం ఓడలను నిర్మించడానికీ, యింకా ఇతర చిల్లర మల్లర పనులుకూడా నిర్వహించడానికీ వీలవుతుంది. ఈ పరిశ్రమాభివృద్ధివల్ల అనతికాలంలోనే విశాఖపట్నమూ విశాఖపట్నం తోపాటు సమస్త దేశమూ ఐశ్వర్య సౌభాగ్యాలతో తులతూగే స్థితి వస్తుందనీ, నౌకావ్యాపార సంబంధంవల్ల విదేశాలకు మనకు గాఢమైన అన్యోన్యతా సామరస్యమూ ఏర్పడగలదనీ విశ్వసిస్తున్నాను.

కాబట్టి ఈ తరుణంలో మనంఅంతా రాబోయే సుస్థితిని ఊహించుకుంటూ, ఎవరికి సాధ్యమైనంత మట్టుకు వారు ఆ లక్ష్యాన్ని సాధించడానికి పనాకరించాలి: కాన మనఉద్యోగహోదాలు ఏవైనా, మంత్రికానీ, న్యాయధిల్లీలో ప్రభుత్వోద్యోగి కానీ, విశాఖపట్నం నౌకా నిర్మాణశాలలో మరలు బిగించే కూలీకానీ, అంతా అన్యోన్యతతో భేదభావం అనేది లేకుండా ఎవరివిధిని వారు నిర్వర్తించాలి. ఇలా చేయగల్గినప్పుడే, ప్రపంచంలో మనమూ ఒక స్థానం నిలబడగలుగుతాము; అన్ని అవాంతరాలను, అవరోధాలనూ దాటి, బలీయమైన జాతిగా రూపొందగలుగుతాము సమైక్యంగా పనిచేయాలని మన మనోనిశ్చయానికి ఈ జలపుష్పే సాక్షి. భగవంతుడు ఈ నౌకను కలకాలం నిరపాయంగా రక్షించుగాక.

కాంగ్రెసునుంచి 49 మంది బహిష్కరణ

ఉత్తర ప్రదేశ్ క్రమశిక్షణ చర్యలు

లక్నో, డిసెంబరు 15: అధికార కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేసినందుకుగాను ఉత్తర ప్రదేశ్‌లో 49 మంది కాంగ్రెసు వారులను 6 ఏండ్లవరకు కాంగ్రెసునుండి బహిష్కరించారు. ఈ కాంగ్రెసు వారులు గాజీ నామా లేఖలు పంపారు. కాని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు సంఘంవారు ఈ రాజీనామాలను అంగీకరించలేదు. కాంగ్రెసు సంఘంవారు ఆదేశించినమీదట తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్న కాంగ్రెసు వారులపై క్రమశిక్షణ చర్య ఆపు చేయబడింది. కాంగ్రెసు నుండి రాజీనామా ఇవ్వకుండా అధికార కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేసినందుకు 204 కాంగ్రెసు వారులనుపన్నెండుచేశారు. 76 రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలనీ లేకపోతే శిక్షణ చర్య తీసికొంటామని వారికి తెలియజేశారు. వీరిలో కొందరు ప్రముఖులు వున్నారు.

ఈఎన్నికల్లో కాంగ్రెసు గెలుపు తథ్యం

హైద్రాబాదు విలేఖరుల సభలో నెహ్రూ ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెంబరు 15: "ఈఎన్నికలలోకాంగ్రెసుగెలుపు విషయమై నాకావంతైనా సందేహంలేదు. అయితే, ఫలానా రాష్ట్రము, లేదా ఫలానా నియోజకవర్గంలో గెలుపును గురించి నేను చెప్పలేదు." అని కాంగ్రెసు అధ్యక్షుడు పండితజవహర్‌లాల్ నెహ్రూ ఈరాత్రి పద్మజా నాయుడు నివాసంలో యేర్పాటైన పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

పగలంతా పరంగల్లు హైద్రాబాదులలో తీరిక లేకుండా గడపినా యీ రాత్రి పత్రికా విలేఖరుల సమావేశంలో, ఏమాత్రమూ విసుగు లేకుండా, విలేఖరులు వేసిన అనేక ప్రశ్నలకు, నెహ్రూ సహజ చమత్కార ధోరణిలో, ఉల్లాసంగా సమాధానాలు యిచ్చారు.

"ఈ ఎన్నికలలో కాంగ్రెసు కొన్ని స్థానాలను కోల్పోయిందంటే, ప్రజలకు తెలివితేటలు లోపించాయనే అర్థం చెప్పకోవాలి." అని నెహ్రూ అన్నారు.

ఈ పత్రికా విలేఖరుల సమావేశం యెందుకు యేర్పాటు చేశారా అని నెహ్రూ మొదట కొంత ఆశ్చర్యపడ్డారు. ఏవో కొన్ని ముఖ్య ప్రశ్నలకు సమాధానాలు రాబట్టుకొందామనే ఉద్దేశ్యంతో మామూలుగా పత్రికా విలేఖరుల సమావేశాలు ఏర్పాటవుతాయి అని అన్నారు. "నేను వెళ్లిన ప్రతిచోటా పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడాలంటే నేను బ్రతికి యోగ్యతే ఉండదన్నమాటే" అని నెహ్రూ అనగానే అంతా గొల్లున నవ్వారు.

హైద్రాబాద్ సంస్థానానికి రాజకీయ సలహాదారును నియమిస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ బితిరగతి రాష్ట్రాలను ఎతిరగతి రాష్ట్రాలుగా మార్చలేనని రాజప్రముఖుని ఉనికి పూర్వ సంస్థానాధీశులతో ఒడంబడికలు ఒప్పందాలు యిత్యాదులు ఉండడంవల్ల యిది సాధ్యంగాదని చెప్పారు. అయితే మామూలుగా 'బి' తిరగతి రాష్ట్రాలను 'ఎ' తిరగతి రాష్ట్రాలుగా చూడాలనే మా అభిలాష. అదను రాగానే, అంతకన్నా హెచ్చుస్థాయికే వచ్చు. బి. తిరగతి రాష్ట్రాలకు, రాజకీయ సలహాదారు అవసరమా కాదా అన్నది ఎన్నికలతరువాత చూచుకోవాల్సిన విషయం. రాష్ట్రాలకు, రాష్ట్రాలకుమధ్య ఎన్నో భేదాలున్నాయి. రకరకాల రాష్ట్రాలున్నాయి."

హైద్రాబాద్‌ను ఎ. తిరగతి రాష్ట్రాలతో సమానంగా గాని, లేక 371 సెక్షన్‌ను మినహాయించినమైసూరుతో సమంగాగాని ఎందుకు పరిగణించకూడదు.

ప్రశ్న ఎన్నికల అనంతరం ఆలోచించుకోవచ్చు అని నెహ్రూ సమాధానం చెప్పారు.

ప్రశ్న: తెలంగాణాలో కమ్యూనిస్టులు పోరాటం విరమించారు. గాబట్టి, హైద్రాబాద్‌లో కమ్యూనిస్టుపార్టీపై భారతప్రభుత్వం నిషేధం తొలగిస్తుందా?

సమా: కొంతమంది కమ్యూనిస్టు డిటెన్యూలను జైళ్లలోనుంచి వదలిపెట్టారని అనుకొంటాను. అయినాయిది, ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించిన ప్రశ్న. ఈ సమస్యపై యిటీవలి సంఘటనలు నాకు యింకా బాగా తెలియలేదు.

కాబట్టి, కాంగ్రెసుఅధ్యక్షుని హోదాలో నేనీ ప్రశ్నకు సమాధానం చెప్పలేను.

కాంగ్రెసు వారిలో లంచగొండితనానికి సంబంధించి ఒక పత్రికా విలేఖరి ప్రశ్నవేయగా, నెహ్రూ ఘాటుగా సమాధానం చెబుతూ ఈ విషయంలో మిగతా రాజకీయసంస్థలు మరీ ఘోరంగా ఉన్నాయన్నారు. ఇటీవల దేశంలో పర్యటనవచ్చి నాకు లభించిన అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. కాంగ్రెసులోనూ, ప్రభుత్వంలోనూ, లంచగొండితనం అని మితి లేనిమాటలు సర్వదా వినిపిస్తున్నాయి. యిదిగో ఇది లంచగొండి నేరము, అని నిర్దుష్టంగా ఒకకేసును సాదృష్టికితేవచ్చు. అలాచేయకుండా, బాధ్యతారహితంగా సందిగ్ధంగా లంచగొండితనం అని అంటే ప్రయోజనమేమిటి? ప్రపంచంలో ఏదేశంలో లంచగొండితనం లేదు. మనదేశంలో యీ లంచగొండితనాన్ని కొంతవరకు అదుపులోకి తేగలిగామని చెప్పగలము. అనేకమందల లంచగొండి కేసులను పట్టుకొని శిక్షతీసుకొన్నాము. కోర్టులలో, యీ విషయమై కావలసిన సాక్ష్యం మీకు కన్పిస్తుంది.

పంచవర్ష ప్రణాళికపై ఆచార్య వినోబాభావే విమర్శనుగురించి నెహ్రూ యిలా అన్నారు. పంచవర్ష ప్రణాళిక ఆహార స్వయం సమృద్ధి కల్పించేదిగా, అందరికీ వృత్తికల్పించేదిగా ఉండాలన్న భావంతోనే ఆయన అలా విమర్శించారు. సిద్ధాంతరీత్యా వారితో మేమూ ఏకీభవిస్తాము. అలాగే సిద్ధాంతరీత్యా ప్లానింగు కమిషన్ ఆశయానికి, ఆచార్య వినోభాజీ అభిప్రాయానికి తేడా ఏమీలేదు. తేడాలల్లా 'వ్యవధి' విషయంలో. నే ప్లానింగుకమిషన్‌తో ఆచార్య వినోబా భావే చర్చలవల్ల, అసలు సమస్యను యావత్తూ, ఆయన సూచనలకు ప్రాధాన్యమియిస్తూ, కమిషన్ పునరాలోచించే అవకాశం దొరకింది. సర్వోదయ సిద్ధాంతం కుటీర పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది. ప్రాణత్యాగమైనా చేస్తానుగాని కాంగ్రెసుకు ఓటుచేయమని ఆచార్య వినోబా భావే అన్నట్లు ప్రకటింపబడిన వార్తా విషయమై నెహ్రూ చమత్కారంగా సమాధానం చెబుతూ, ఆయనను ప్రాణత్యాగం చేయనీయను" అని అన్నారు. ఇంగ్లండులో చర్చిల్ విజయంవల్ల భారతి ప్రభుత్వ విదేశాంగ విధానంలో మార్పేమీ ఉండబోదని చెప్పారు. కాశ్మీర్ సమస్యకు, అంబేద్కర్ సూచించిన పరిష్కారమార్గం తప్పకుండా మార్గం. అది ప్రస్తుతి పరిస్థితులకు పనికి వచ్చేదిగాదు." అని నెహ్రూ అన్నారు.

అక్బరాలీఖాన్ విజ్ఞప్తి

హైదరాబాదు, డిశంబరు 16: రాయచూరుకు బయలుదేరే సమయంలో నెహ్రూను జాతీయ ముస్లిం నాయకుడు అక్బరాలీఖాన్ కలుసుకొని, చేసిన విజ్ఞప్తికి సమాధానంగా పోలీసు చర్య సందర్భంలో ఖైదుచేయబడిన వారినీ, ఇంకా విచారణలో ఉన్నవారినీ విడుదలచేసే విషయమూ, కేసులు ఉపసంహరించుకొనే విషయమూ తాను శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు నెహ్రూ ఆ ముస్లిం వాయకునికి చెప్పినట్లు తెలుస్తున్నది.

కర్నూలు లోకసేవా సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 16: కర్నూలులోకసేవాసంఘం తిరపున డి. వి. సుబ్బాశాస్త్రీ, డబ్ల్యు. సుబ్బారాయుడుగార్లూ, ఇంకా మరికొందరూ ఇవాళ నెహ్రూగారిని కలుసుకొని పంచవర్ష ప్రణాళికలోని కృష్ణా పెన్నారు ప్రాజెక్టులో 'కొర్రికనుము ప్రణాళికను కూడా ఒక భాగంగా చేర్చవలసిందనిలిఖిత రూపంగా ఒక విజ్ఞప్తి చేసుకొన్నారు. ఇదికూడా ఆ ప్రాజెక్టులో చేరిస్తేకాని బాధిత ప్రాంతాల్లోని ప్రజలకు ఉపయోగముండదని చెప్పకొన్నారు. ఈ విషయం సావధానంగా గమనిస్తానని నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది.

పారిస్‌లోని ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

పారిస్, డిసెంబరు 16: యూరపియన్ రాజ్యాలలోని ఈజిప్షియన్ ప్రభుత్వ ప్రతినిధులు ఈరోజున పారిసులో సమావేశమైనారు. ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాల్గొంటున్నా ఈజిప్షియన్ విదేశాంగమంత్రి సాలా ఎల్ దీన్ పాషా ఈసమావేశం ఏర్పాటు చేశారు.

బెల్జియమ్, ఫ్రాన్సు, స్వీడెన్, గ్రీసు, హాలండు, ఇటలీ, రష్యా, స్పెయిన్, స్విట్జర్లాండు, యుగోస్లావియాలలోని ఈజిప్షియన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు, 1936 ఆంగ్లో ఈజిప్షియన్ సంధిని ఈజిప్టు రద్దు చేయడంపట్ల ఆయా దేశాల వైఖరిని ప్రతినిధులు విదేశాంగమంత్రి సాలా ఎల్ దీన్ పాషాకు తెలియపరిచారు.

నెహ్రూ ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

తదేక శ్రద్ధతో ఎన్నో అమూల్యమైన అపూర్వమైన కళాఖండాలను సేకరించారు. వాటినన్నింటినీ ఈప్రదర్శనంలో ఉంచారు. ఆమహా పురుషుని సంకల్పంకూడా ఇదే.

ఎండావానలకు వసివాడి పోకూడా వుండిన యీ కళా ఖండాలను చూచి, విస్తుపోయి, వెల్లాడీగారు వారితోనూ వీరితోనూ సంప్రతించి, ఎంతో కృషి చేసి ఈప్రదర్శనశాల యేర్పాటుకు చాలా తోడ్పడినారు.

ఈప్రదర్శనశాలలో ప్రదర్శించబడిన కళాఖండాలు చూచి పండిత నెహ్రూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొదట్లో అప్పు ఇచ్చినప్పుడు ఋణదాతలు ఈఖడ్గి ఇవ్వటమూ ఇవ్వకపోవటమూ అనే విషయాన్ని బ్రిటిష్ ఇష్టానికే వదలి వేశారు. బ్రిటిష్ ఋణదాతలకు మొదటివాయిదా డిశంబరు 31 వ తేదీన చెల్లిస్తుంది. అమెరికాకు అరువు కలుపు పద్దులుక్రింద బాకీవున్న మొత్తాన్నికూడా ఖడ్గితోసహా తీర్చివేయడానికి బ్రిటిష్ నిశ్చయించింది.

అమెరికాకు, కెనడాకు కలిసి మొత్తం 6,26,00,000 పౌన్లు బ్రిటిష్ ఇవ్వ తేలివుంది.

పర్షియాలోని రాయిటర్ విలేఖరి బహిష్కరణ

లండన్, డిశంబరు 15: పర్షియా ప్రభుత్వం రాయిటర్ విలేఖరి లియోపాల్డ్ హెర్మన్‌ను జహిష్కరిస్తూ ఉత్తర్వు జారీచేసినందుకు టెహరాన్‌లోని బ్రిటిషు ప్రతినిధి జార్జి మిడిల్టన్ పర్షియా విదేశాంగమంత్రి జెఫెర్ భాజెనీకి ఈవేళ తీవ్రంగా అధిక్షేపణ తెలియజేశారు; కాని పర్షియన్ ప్రభుత్వం ఆ అధిక్షేపణను తోసివేసింది.

పర్షియాను 48 గంటల్లోగా వదలి వెళ్ళిపోవలసిందని బహిష్కరణోత్తర్వులో హెర్మన్‌కు ఆదేశించటం జరిగింది. ఈ గడువు చాలదనీ మరో 10 రోజులైనా వ్యవధి ఇవ్వవలసిందనీ, బ్రిటిషు ప్రతినిధి అడిగాడు. బ్రిటిషు ప్రతినిధి విజ్ఞప్తిఫలితంగా నేమి, ఇతర వార్తా పత్రికల ఒత్తిడివల్ల నేమి ప్రభుత్వం గడువును మరో 24 గంటలు మాత్రం పొడిగించడానికి అంగీకరించింది.

యుద్ధఖైదీల మార్పు సమస్య

పాన్‌మున్‌జాన్ సంభాషణలలో ప్రతిష్టంభన

టోకియో, డిశంబర్ 16: కమ్యూనిస్టుపైన్యాల నిర్బంధంలో ఉన్న యుద్ధఖైదీల శిబిరాలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ పరీక్షించాలనే ప్రతిపాదనను సమితి ప్రతినిధులు ఈరోజున ఉపసంహరించుకున్నారు. అయితే, కమ్యూనిస్టుల నిర్బంధంలో ఉన్న సమితి సైనికుల వివరాలు తెలియపరచనిదే యుద్ధ ఖైదీల మార్పు సమస్యపై చర్చలు కొనసాగించడానికి తాము అంగీకరించమని కూడా వారు స్పష్టపరిచారు. యుద్ధ ఖైదీల వివరాలు తెలియపరచడానికి కమ్యూనిస్టులు నిరాకరిస్తున్నారు.

యుద్ధ ఖైదీలుగా ఉన్న సమితి సైనికుల వివరాలు తెలియపరచాలని సమితి ప్రతినిధులు మొదటి పర్యాయం నవంబరు 27 న కోరారు. సమితి బలాల నిర్బంధంలో ఉన్న ఉత్తరకొరియన్ సైనా సైనికుల వివరాలు కలిగిన ప

ధ నా ర్జ న

మీరు పల్లెటూరులో ఉన్నా, బస్తీలో ఉన్నా సుప్రసిద్ధం గైన ఒక కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ మాన్యుఫాక్చరింగు ఆర్డర్లు సేకరించటం వల్ల నెలకు రు. 100/-లు గాని అపైన గాని సులభంగా ఆర్జించగలరు. వివరాలకు వ్రాయండి: బాక్సు నం. 5/2223, C/O ఆంధ్రపత్రిక, మద్రాసు 1.

వే లం అ మ్మ కము

ఒక పెద్దమొత్తం సి. ఐ. షీట్లు, (ఇంచుమించు 1½ లక్షలు చ.అ. లు,) ఇనిగాక యం. టి. & ఎ. సి. రూఫ్ బిల్డింగ్సు, బార్బుడువైర్ వగైరా (1) విశాఖపట్నంలో (ఎ) 27-12-51 తేదీ ఉదయం 11 గం.లకు అంజారి సైట్ వద్దను, (బి) 28-12-51 తేదీ ఉదయం 11 గం.లకు కారియర్ బెర్మిన్ బిల్డింగ్సు వద్దను (2) కాకినాడలో 29-12-51 సా. 3 గం.లకు సి. ఎం. హెచ్. ఏరియావద్దను వేలం వేయబడును. మ్యాప్స్

గుంటూరు A సబుకోర్టులో

D S 111/51 I A 1001/51

అర్వపల్లి వెంకటస్వామి వాది
గురం సుబ్బారావు ప్రతివాదులు
వగైరాలు

రూ.ది తరఫున దాఖలుచేసిన పబ్లిక్ నోటీసు:—గుర్రం సుబ్బారావుమీద గుంటూరు పెంట్రల్ ఎక్సైజువారు వేశిన రు 40,000/ల బాకాకు డ్యూటీ చెల్లనేరదని డిక్లరేషన్ నిమిత్తం గుర్రం సుబ్బారావు మొక్క క్రిడిటర్లు అందరి తరఫున గుంటూరు సబుకోర్టు స్టైలు OS 111/51 రుగల దావా దాఖలుచేశి అది ప్రాథమ్యాన్ని పరిశీలించి అది ప్రాథమ్యాన్ని పరిశీలించి అది ప్రాథమ్యాన్ని పరిశీలించ

తెలంగాణాలో పోటీ చేయమని నెహ్రూకు డాంగే సూచనలు

నాగపూర్, డిసెంబర్ 14: దేశంలో ప్రధాన సమస్య జమీందారీలను రద్దుచేసి భూమిని రైతులకు పంచటమనీ, తెలంగాణాలో కమ్యూనిస్టుపార్టీ ఆ విధంగా 10 లక్షల ఎకరాలను రైతులకు పంచివదనీ కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎ. డాంగే నేడిక్కడ ప్రకటించారు.

పండిత నెహ్రూ తెలంగాణాలో ఎన్నికకు నిలిచి, తిన్నగా రావత్ అయినా తినకు దక్కుతుందో లేదో చూడవలసిందని ఆయన సవాలు చేశారు.

నెహ్రూ అంతిగా పొగడుతున్న పంచవర్షప్రణాళిక-1800 కోట్లనుఖర్చు చేసే ప్రణాళికవల్ల ఇంకా తిప్కువ తిండి, తిప్కువకూలీ, ఎక్కువ ధరలు మాత్రమే సంభవిస్తవని ఆయన విమర్శించారు. ప్రజలు అభివృద్ధి నిరోధకమయిన కాంగ్రెసు ప్రభుత్వంపల్ల విసుగుచెందారనీ, దానిని తొలగించి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలనీ, సోషలిస్టులు ఇతర వామపక్షాలతో కలవకుండా, కాంగ్రెసును అధికారంలోకి తెస్తున్నారనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ట్రాన్సుపోర్ట్ సలహా సంఘం కాలపరిమితి పొడిగింపు

మద్రాసు, డిసెంబరు 15: ప్రభుత్వ మోటార్ ట్రాన్స్‌పోర్టు విధానానికి సంబంధించిన ప్రధాన విషయాలపై సలహాఇచ్చే నిమిత్తం లోగడ నియమింపబడిన స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ సలహా సంఘం పనిచేసే కాలపరిమితిని 1952 డిసెంబరు 31 వరకు పొడిగిస్తూ మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఈ సలహాసంఘం కాలపరిమితి ఈ ఏడాది డిసెంబరు 31 తో అంతం కానున్నది. మొదట 2 సంవత్సరాల వరకు మాత్రమే పనిచేయడానికి నియుక్తమైన ఈ సంఘం పనిచేసే కాలపరిమితి ఈ ఏడాది డిసెంబరు 31 వ తేదీ వరకు మొదట పొడిగించబడినది.

పోలీసు డిపార్టుమెంటు
(టైర్ సర్వీసు శాఖ)
వేలం ప్రకటన

ఆంబులెన్సు MDN 741 బహిరంగ వేలములో గుడివాడ ఫైర్ స్టేషనుకొరకు 1951-వ సం. డిశంబరు 31-వ తేదీ ఉదయము 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మకమబడును. అమ్మకపు నిబంధనలు దిగువ సంతకము [illegible]

వి. బి. శాస్త్రి,
ఫైర్ ఆఫీసరు, మచిలీపట్నం

'యాన్మార్'
ఇంజన్లు, విడిభాగములు
3 నుండి 20 హెచ్. పి. వరకు
'SSK' 10 హార్సుపవరు ఇంజన్లు
'NAGASE' 10 హార్సుపవరు ఇంజన్లు
'HEROLD' సెంట్రిఫ్యూగల్ పంపులు
రెడిస్టాకులలోనుండి దొరకును.
వివరములకు:
అడ్డేపల్లి లిమిటెడ్.
23, ఎర్రబాలచెట్టి వీధి.
పో. బా. నం. 1753, మద్రాసు 1.
టెలిగ్రాం 'Satsadan' ఫోన్ 55209.

"బ్రాహ్మి టేబ్లెట్సు"
సత్తి, మూగ, ముద్దమాట, హీనస్వరం, మూర్ఛ, హిస్టీరియా, వెర్రి, నిద్రలేమి, వగైరా ఘోరోగములకుతగ్గి, జ్ఞాపకశక్తి, బుద్ధిబలమునొసగును విద్యార్థి, వర్తక, ఉద్యోగులకు అమృతోపమానమైనది. 80 టేబ్లెట్సు, పోస్టుఖర్చులనహా రు. 5-0-0. లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

HTC
DIESEL ENGINES
7, 10 & 21 H.P.
SOLE AGENTS:
HONESTY TRADING CORPORATION
BEAUMON CHAMBERS, MEDOWS ST., BOMBAY 1.
M.A.S.

మద్రాసుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2, ఎర్రబాలు చెట్టి వీధి,
మద్రాసు-1. ఫోన్: 3979.
MAS

తెనాలిలో వివిధపార్టీల ప్రచారం

'బ్రాడ్‌కాస్టింగ్' సదుపాయాలు

తెనాలి, డిసెంబరు 13: స్థానిక మ్యునిసిపల్ బ్రాడ్‌కాస్టింగ్ సబ్‌కమిటీవారు మొన్న సాయంకాలం పురపాలకసంఘ కార్యాలయంలో చైర్మన్ వన్నపనేని వంకట్రావుగారి అధ్యక్షతన సమావేశమై 17-12 నుండి 8-1-52 వరకూ, అదివారము మినహా ప్రతిరోజూ సాయంత్రం 5-30 నుండి 6-15 వరకూ, ఆకాశవాణి ఎన్నికల ప్రచారమును బ్రా. కాస్టింగ్ ద్వారా ప్రజలకు తెలియపరచుకొనుటకు అనుమతియిస్తూ తీర్మానం చేశారు.

ఈ నెల 17 వ తేదీన రామరాజ్య పరిషత్తు, 18 వ కె. యం. పి, 19 వ సోషలిస్టు, 20 వ కమ్యూనిస్టు, 21 వ కృషికర్లోక్, 22 వ కాంగ్రెసు బ్రాడ్‌కాస్టింగ్ ప్రచారము చేసుకోవిలుకల్పింపబడింది. డిసెంబర్ 24 వ ఆలపాటి వంకట్రావయ్య, 25 వన్నపనేని వంకట్రావు, 26 పుట్టా రాఘవయ్య, 27 కోటంరాజు కృష్ణారావు, 28 శ్రీ రాని సత్యనారాయణ, 29 శీరంసు బ్రా రావు, 31 కొరటాల సత్యనారాయణ, జనవరి 1 కొత్తా రఘురామయ్యగారలు తమ తమ పార్టీల తరపున ఉపన్యసిస్తారు. జనవరి 2 కృషికార్, 3 కాంగ్రెసు 4 రామరాజ్య పరిషత్తు, 5 కమ్యూనిస్టు, 7 కె. యం. పి. 8 సోషలిస్టుపార్టీల తరపున ప్రచారోపన్యాసము లుండును. ఈ కార్యక్రమంతా చిట్లు వేసి నిర్ణయింపబడినది. (స్వ. వి.)

విజయవాడ ఎసెంబ్లీ నియోకవర్గంలో వివిధపార్టీల ప్రచారం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, డిసెంబర్ 14: గతి రెండుమూడు రోజుల్లో శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ మరుపిళ్ళ చిట్టి కలిసి విజయవాడ శాసనసభ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి, అంతా కాంగ్రెసుకే వోటివ్వాలని విజ్ఞప్తిచేశారు. కుమ్మక్కమర్మలు విప్పి సక కార్యక్రమాలు, బ్యాంతగిల కాంగ్రెసువారికి చేతగావని, నిర్మాణాత్మక మైన కార్యక్రమమే దేశానికి మేలుచేయగలదని వీరు వివరించారు. తర్వాత శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీమతి రాజ్యం, తిరువూరు, కంచికచర్ల నియోజకవర్గాలలో పర్యటించారు. కంబంపాడులో జరిగిన బహిరంగ సభలో శ్రీ గద్దె రంగయ్యనాయుడు ప్రసంగిస్తూ, 30 సంవత్సరాలుగా కాంగ్రెసులోఉండి దేశసేవ చేస్తున్న శ్రీ పేట బాపయ్యనే ప్రజలుగెలిపించాలన్నారు. మొన్న వీరులపాడులో [illegible] వెంకటసుబ్బయ్య అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు రాజ్యం, వెంకటరత్నం, కుదరవల్లి విశ్వేశ్వరరావు, కలపాల నూర్యప్రకాశరావు మొదలైన వారు ప్రసంగించారు. గతవారంలో పశ్చిమ కృష్ణాలో కాంగ్రెసు అభ్యర్థులు పటమట, గుణదల, అన్నవరం, దొడ్డదేవరపాడు, దామురూరు, గంజేపల్లి, మోసులూరు, కోడూరు, ఇంకా అనేక గ్రామాల్లో బహిరంగసభలు జరిపి, పర్యటనలుచేశారు.

సోషలిష్టుపార్టీ తరపున కృష్ణాజిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ గుత్తా రాజారావు కంచికచర్ల నియోజకవర్గంలో పర్యటించి, వేజెండ్ల వెంకటసుబ్బయ్యగారి అభ్యర్థిత్వాన్ని బలపరచమని విజ్ఞప్తిచేశారు. ఇలాగే విజయవాడలో శ్రీ శంకర కృష్ణమూర్తి తరపున ప్రచారంచేస్తూ, కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు ఎట్టి మేలూ చేయలేక విసుగెత్తించినవని అన్నారు.

ప్రజాపార్టీ పార్లమెంటు అభ్యర్థి శ్రీ తులసీరావు, శాసనసభ అభ్యర్థి డా॥ చలపతిరావు నగరంలో అనేక సభలు పెట్టారు. శ్రీ తులసీరావు జగ్గయ్యపేట నియోజకవర్గంలో పర్యటించారు. కమ్యూనిస్టులు నగరంలో ఊరేగింపులు సమావేశాలు రోజూ జరుపుతూనే ఉన్నారు.

పార్వతీపురంలో సోషలిస్టు కమ్యూనిస్టుపార్టీల పొత్తు లేదు

శ్రీకాకుళంజిల్లా సోషలిస్టు పార్టీ కార్యాలయ కార్యదర్శి వై. శశిభూషణ్ గారు యిలా తెలుపుతున్నారు.

రాష్ట్ర శాసనసభకు పాతిపట్నం నియోజకవర్గం కమ్యూనిస్టు అభ్యర్థిని సోషలిస్టులు బలపరచుట కున్నూ, పార్వతీపురం నియోజకవర్గంలో సోషలిస్టు అభ్యర్థిని కమ్యూనిస్టులు బలపరచుటకు, యిచట సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీలు పరస్పరం ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొన్నవన్న ప్రచారము నిజంగాదు. సోషలిస్టు పార్టీకి కమ్యూనిస్టుపార్టీతో యెలాంటి పొత్తు లేదు. ఉండదు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన

నెల్లూరుజిల్లా కాంగ్రెసు నూతన అధ్యక్షుడు వంగల్లు కోదండరామిరెడ్డిగారు ఉదయగిరితాలూకాలోని దుత్తిలూరు, నరవాడ, పరిగొంటపాడు మున్నగు గ్రామాలు యీ నెల 9, 10 తేదీలలోనూ, రాపూరు తాలూకాలోని పైదాపురం, పాదలకూరు, 11, 12 తేదులలో పర్యటనము చేసి కాంగ్రెసు అభ్యర్థులకు వోటుచేయవలసినదని ప్రజల నుద్బోధించారు.

రామిరెడ్డిగారు కోవూరుతాలూకాలోని రామతీర్థం, దండిగుంట, దంపూరు గ్రామములలోగూడా పర్యటించి కాంగ్రెసు ప్రచారము చేశారు.

ఎన్నికల్లో చేసేత ప్రజల కర్తవ్యం?

కాంగ్రెసును బలపరచుటే సని విశాఖజిల్లా జాతీయ చేసేత కాంగ్రెసు హెచ్చరిక

వర్సీపట్నం, డిసెంబరు 12: విశాఖజిల్లా జాతీయ చేసేత కాంగ్రెసు కార్యకర్తల సమావేశం స్థానిక సినిమాహాలులో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల గంగరాజుగారి అధ్యక్షతను జరుపబడింది. యీ సమావేశమునకు జిల్లాలోని అన్నిప్రాంతముల నుండీ 200 మంది కార్యకర్తలు హాజరైనారు.

శ్రీ ఎర్రచినిసు బ్బారావుగారు చేసేత కాంగ్రెసు మొదటినుండీ చేసేత ప్రజలకు చేస్తున్న అన్యాయాలనుపరించి విపులంగా చెప్పారు. రాష్ట్ర జాతీయ చేసేత కాంగ్రెసు కార్యదర్శి జి. కోటయ్యగారు మాట్లాడుచూ చేసేత కాంగ్రెసు మొదటినుండీ చేసేత ప్రజలకొరకు గాక తమ రాజకీయ ప్రయోజనాలకొరకూ, తమ స్వార్థంకొరకూ, చేసేత ప్రజలను ఎలా వుపయోగించుకొంటూ వచ్చింది వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల గంగరాజుగారు మాట్లాడుచూ "చేసేత ప్రజల సమస్యల చాలా క్లిష్టమైనవి, యీ సమస్యల తాత్కాలిక పరిష్కారం కొరకు శాశ్వత పరిష్కారం కొరకూ జాతీయ చేసేత కాంగ్రెసు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించింది. ఈ ప్రణాళికను ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం ఆమోదించింది. ప్రభుత్వం ఏదైనా పొరపాట్లు చేస్తే గట్టిగా విమర్శిస్తాము. అలాగే చేసిన మంచిపనులకు అభినందిస్తాము. చేసేత ప్రజలకొరకు ప్రభుత్వం తలపెట్టే ప్రతిస్కీమూ సక్రమంగా అమలు జరుగుటకు పూనికతో జాతీయ చేసేత కాంగ్రెసు పనిచేస్తుంది." అని అన్నారు. జాతీయ చేసేత కాంగ్రెసు చేసేత ప్రజలకొరకు తీసుకొనే కార్యక్రమాన్ని ఆమోదించినవారికే ఓటు చేయవలసిన అవసరమును గూర్చి చెప్పారు. తరువాతి ఈ క్రిందివారిని జిల్లా కమిటీగా ఎన్నుకోవడమయినది.

ఎర్రచినిసుబ్బారావుగారు (అధ్యక్షులు), కోమాకుల వారాయణమూర్తి (కార్యదర్శి) కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు గంపల వీర్రాజు, పక్కిన వీర్రాజు, మూడెం ఆదినారాయణ, ఎర్ర సత్యన్నారాయణ, పడాల హంబయ్యతాత, శెంశెట్టి వీరభద్రుడు, ఎక్కలదేవి సూర్యనారాయణ, మాడెం చిన్నయ్య, శ్రీ చేతా సూర్యనారాయణ, తాలూకాల వారీగా మరి 6 గురిని కోఆప్ట్ చేసుకొనుటకు కార్యవర్గానికి అధికారం యిస్తూ తీర్మానించారు.

బహిరంగసభ

తదనంతరం సాయంకాలం 5 గంటలకు గాంధీచౌకులో శ్రీ గుడిమెట్ల గంగరాజుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినది. యీ సభలో శ్రీ గడ్డం సన్యాసిరావుగారు ప్రస్తుత ఆహార కొరతి ఎలా ఏర్పడిందీ కాంగ్రెసు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొన్నదీ తెలుపుతూ ఎన్నికలలో నిలబడుచున్న వివిధ పార్టీల చరిత్రలు వివరించారు. దేశస్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెసు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా పొందించగలదనీ తమ పదవులకొరకు పోటీబడే పార్టీలు ఎన్నికలలో పూర్తి పరాజయాన్ని పొందుతాయనీ దేశంలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ, రెండే ప్రధానమైన పార్టీలనీ ఒకటి అహింసామార్గంతో గమ్యస్థానాన్ని చేరతదీ రెండవది హింసామార్గంతో గమ్యస్థానాన్ని చేరతదీ అనీ, అహింసామార్గాన్ని అవలంభించే కాంగ్రెసే దేశశాంతిని, ప్రపంచశాంతిని చేకూర్చుతుందనీ ప్రజలు దీనిని గమనించి కాంగ్రెసుకే ఓటుచేసి విజయం చేకూర్చవలసిందిగా కోరారు.

పాయికరావుపేట నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుంకర అప్పలనాయుడుగారు నిరాశాపరులు దురాశాపరులు పదవులకొరకు సృష్టించిన పార్టీలకు ఓటు వేస్తే వచ్చేప్రమాదాన్ని అర్థం చేసుకోవలసిందిగా ప్రజలను కోరుతూ కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించవలసిన అవశ్యకతను గూర్చి చెప్పారు.

అధ్యక్షులు గుడిమెట్ల గంగరాజుగారు ఖద్దరు మాత్రమే చేసేత ప్రజలనూలుకోరతి సమస్యను పరిష్కరించగలదను ప్రజావార్తా నివాదాన్ని తీవ్రముగా నిరసిస్తూ దేశంలో కోపరేటివ్ పద్ధతిపై నూలు మిల్లులు ఎక్కువగా స్థాపించుకొని నూలుసమస్య చేసేతపరిశ్రమయొక్క రక్షణ సమస్యలను పరిష్కరించుకోవలయునంటే ఏ పార్టీని బలపరచవలసివున్నదో మీరంతా ఆలోచించి మనకు సాయం చేస్తున్న పార్టీకే మనం ఓట్లు వేయవలసినదనీ పురోబోధించారు. (ఉ. వి)

రంగాగారి పర్యటన కార్యక్రమం

విజయవాడ, డిసెంబరు 12: భారతీ కృషికార్ లోక్ పార్టీ అధ్యక్షులు ఎన్. జి. రంగాగారు యీ 18, 19, 20 లలో నెల్లూరుజిల్లాలోనూ, 21, 22, 23, 24 లలో గుంటూరు జిల్లాలోనూ, 26, 27, 28 లలో కర్నూలు జిల్లాలోనూ, 29, 30 లలో రాజంపేట (కడపజిల్లా) లోనూ, 31, జనవరి 1 లలో చిత్తూరుజిల్లాలోనూ, 2 వ వెంకటగిరిలోనూ పర్యటిస్తారు.

అమలాపురంలో తీవ్రమైన పోటీ

అయినా వెంకట్రావుగారికే విజయం లభించే సూచన -

అమలాపురం, డిశంబరు 14: మద్రాసు అస్సెంబ్లీ ఎన్నికలకు ఏ నియోజకవర్గంలోనూ కానరాని ఉద్రిక్త వాతావరణం ఒక్క అమలాపురంలో గోచరిస్తున్నది. ఇక్కడి వింతెలు, విశేషాలు తెలుసుకొనవెంకోసం ఇతర ప్రాంతాలవారు ఎంతో ఆసక్తిని కనబరుస్తున్నారు. కళా వెంకటరావుగారు పోటీచేస్తున్న నియోజకవరం ఇదే. వంకట్రావుగారితో పోటీ చేస్తున్న ప్రజాపార్టీవారి దృష్టి ఇలా వుంది— "ఆంధ్రలో మాపార్టీవితిన్యంహార్బర్, అమలాపురం నియోజకవర్గాల ఫలితంపైనే ఆధారపడివుంది." పేరే విశేదీకరణ అవసరంలేకుండా ఇక్కడి ఎన్నికల వాతావరణంలో అలముకొన్న ఉద్రిక్తత, యిప్పుడు అర్థమౌతుంది.

ఈ నియోజకవర్గంలో గల రెండు స్థానాల్లోనూ ఒక్క జనరల్ కు మాత్రమే ప్రజాపార్టీవారు శ్రీ వడిపల్లి రామభద్రరాజుగారిని తమ అభ్యర్థిగా నిలబెట్టారు. రిజర్వుస్థానానికి ఫెడరేషన్ అభ్యర్థిని బలపరుస్తూ వారికో ఎన్నికల హత్తు కుదుర్చుకున్నారు. ఇప్పటికప్పుడే మూడు మాసాలకు పూర్వంనుండీ ఉభయపార్టీలవారి ఎన్నికలప్రచారం చురుకుగా సాగుతున్నది. వోటును తమ కివ్వడంద్వారా సద్వినియోగం చేసుకోవలసిం "దని కోరుతూ అభ్యర్థులవద్దనుండి తాలూకాలో గల ప్రతి కుటుంబయజమానికి "సభ రేఖ"లు వచ్చి చేరుతున్నాయి. ఇంకొక ముఖ్య విషయం ఏమంటే ఇక్కడి వోటర్లకు బంధు, మిత్రులైన ఇతర ప్రాంతాలవారు యిచ్చుటకువచ్చి, మకాంపెట్టి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. వినూత్నమైన ఇలాంటి ఎన్నికల యెత్తుగడల ప్రభావంలో పడిరంగు మారుస్తున్నవారి జనాభాకూడా గమనించ తగినంతగానే కన్పిస్తున్నది. వివిధ గ్రామాలలోనూ ఈనాటి పరిస్థితులనుబట్టి పోటీ అత్యంత తీవ్రంగా వున్నదనడం నిస్సందేహం. వోటర్లలో తమ సంఖ్యాబలం కలిగివున్న శెట్టి బలిజలు, హరిజనులు నూటికి నూరు పాళ్లు తమకే వోటుచేస్తారని ప్రజాపార్టీవారు నమ్మకంగా చెబుతున్నారు. ఈ నమ్మకంతోనే కనీసం రెండువేల వోట్ల మెజారిటితో తమకు జయం లభిస్తుందని అంటున్నారు. కాని కొన్ని ప్రత్యేక ఉదాహరణల దృష్ట్యా వీరి అంచనాలు, నమ్మకాలు అన్నీ అతిశయోక్తులతో కూడినవిగా స్పష్టమౌతున్నవి. శెట్టి బలిజసంఘంలో పలుకుబడిగల యిద్దరు నాయకుల్లో నూ ఒకరు ప్రజాపార్టీకి చేస్తూంటే మరొకరు కాంగ్రెసు తరపున తీవ్రంగా కృషిచేస్తున్నారు. శెట్టిబలిజ యువకుల్లో అధిక సంఖ్యాకులు కాంగ్రెసుకే అనుకూలంగావున్నట్లు గత నెలలో అమలాపురం, దొంతుకుర్రు, జగన్నాథపురం, బోడసుకుర్రు అల్లవరం యింకా తిదితర గ్రామాల్లో ఆసంఘీయుల ఆధ్వర్యాన జరిగిన సభల వల్ల అందరికీ ద్యోతకమైంది. హరిజనులవిషయంకూడా యిలాగే వుంది. 3 ఫిర్కాలలోని హరిజనులు ప్రజాపార్టీని బలపరుస్తూంటే మిగతా 8 ఫిర్కాలలోని వారు కాంగ్రెసుకు మద్దతు నిస్తున్నారు. దాదాపు 10 వేల ఓట్లు గల జాంబవాను సంఘీయులు కాంగ్రెసువైపే మొగ్గివున్న విషయం ఐలండులో జరిగిన వారి మహాసభలో పాల్గొన్న వారందరికీ విశదమే.

ఈనియోజకవర్గంలోని కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ వెంకట్రావు, లక్ష్మణస్వామిగార్లు యిరువురూ "జగమెరిగిన వారే" ముఖ్యంగా వెంకట్రావుగారికి ఈనియోజక ఓటర్లతోగల సంబంధం ఈనాటిదికాదు. 30 సం॥ దీర్ఘ చరిత్ర గలది. నేడు కాంగ్రెసు సంస్థ యెడ ప్రజాసామాన్యంలో కొంత అవిశ్వాసం ప్రబలినమాట వాస్తవమే అయినా శ్రీ వెంకట్రావుగారికి నియోజకవర్గ ప్రజలతోగల సుహృద్భావ సంబంధాలలో ఏవిధమైన మార్పు గాని వచ్చినట్లుతోచదు. తాలూకా అంతటా గతి నెలలో ఆయన గావించిన పర్యటనానంతరం చెక్కుమంది నిష్పాక్షికులు వెల్లడించిన అభిప్రాయం యిదే. ఇప్పటికగల పరిస్థితులదృష్ట్యా కాంగ్రెసుకే ఈనియోజకవర్గంలో విజయావకాశాలు సుస్పష్టంగా కనిపిస్తున్నాయి.

జినోవాలో అంతర్జాతీయ కార్మిక సభ

మదరాసు, డిసెంబరు 15: జినోవాలో (ఇటలీ) అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇన్‌లాండ్ ట్రాన్సుపోర్టు కమిటీ సమావేశానికి భారతి కార్మికుల ప్రతినిధిగా వెళ్లిన అఖిలభారతి రైల్వే పనివారల ఫెడరేషను కార్యదర్శి శ్రీ యస్. గురుస్వామిగారు పై మహాసభకు ఉపాధ్యాక్షుడుగా ఎన్నుకోబడి డిశంబరు 5 వ తేదీని సభకు అధ్యక్షతవహించారని యిక్కడి అందిన సమాచారంవల్ల తెలుస్తోంది. భారతదేశం నుండి వచ్చిన కార్మికుల ప్రతినిధి యిటీవల హోదా లభ్యం కావడం యిదియే ప్రథమం. శ్రీ గురుస్వామిగారు ఇటలీలో పారిశ్రామిక ప్రాంతాలను పర్యటించి యీ నెల 20 వ తేదీని ఇండియాకు తిరిగి రానున్నారు.

నెల్లూరు జిల్లాలో పోలింగు ఏర్పాట్లు

నెల్లూరు జిల్లా:

యీ దిగువ నియోజక వర్గాలలో రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు స్థానములకు యేర్పాటు చేయబడిన పోలింగు బూతుల వివరాలు.

కావలి. 120 ఉదయగిరి: 160 ఆత్మకూరు: 98 కోవూరు: 129.

కందుకూరు నియోజక వర్గమున రెండుస్థానములకు: 251.

దర్శి: 122 కనిగిరి: 120.

నెల్లూరు ఉత్తర పార్లమెంటునకు ఒంగోలు పోలింగు బూతులు కాకుండా 946 పార్లమెంటు స్థానమునకు పోలింగు బూతులు కలవు.

ఈ కింది నియోజకములకు జనవరి 6 న ఎన్నికలు జరుగును. నెల్లూరు నియోజకవర్గమునకు 2 స్థానములు 212 పోలింగు బూతులు కలవు.

రాపూరు: 112 గూడూరు: 98 వంకటగిరి: 128.

ఈ నియోజక వర్గములో పార్లమెంటునకు 550 బూతులు కలవు. (స్వ. వి.)

చీరాల నియోజక వర్గంలో పోలింగుఏర్పాట్లు: ఓటర్లసంఖ్య

చీరాల నియోజక వర్గములో 75000 ఓటర్లు ఉన్నారు. ఈ నియోజక వర్గములో 29 గ్రామాలకు 96 పోలింగు బూతులున్నవి. ఒక్కొక్క బూతుకు 1000 మంది ఓటర్లు తమ ఓటు వేయుటకు అధికారులు ఏర్పాటు చేశారు. 29 గ్రామములకు 96 పోలింగు బూతులు చాలవనియు, యింకా ఎక్కువ చేయవలెనని కొందరు అభ్యర్థులు స్థానికాధికారులకు తెల్పినట్లు తెలియుచున్నది.

నర్సారావుపేట ఎన్నికల ప్రచార సభలో గల్లంతు

నర్సారావుపేట డిసెంబరు 12: నేటి సాయంకాలం యిక్కడి గాంధీ రాంజనేయులుగారి అధ్యక్షతను జరిగిన ఎన్నికల ప్రచార సభలో గల్లంతు జరిగింది. పోలీసులు శాంతిభద్రతలు కల్పించుకొని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. సభారంభిలో జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు అభ్యర్థుల నిర్ణయంలో ఏవో పొరపాట్లు చేశారని ఆరోపించి, పార్లమెంటుకు స్వతంత్ర అభ్యర్థి అయిన అన్నాప్రగడ కామేశ్వరరావు గారికే ఓటిమ్మని అర్థించారు. కామేశ్వరరావుగారు ప్రసంగిస్తూ తాము ఎం. ఎల్. ఏ. గా వుటూ కూడా డబ్బుకు ఆశించలేదని, ప్రజాసేవయే ప్రధానంగా ఎంచుకొన్నామనీ చెప్పుతు కాంగ్రెసువారిపై ఆరోపణలు చేశారు. సభలో కొందరు వాటిని ఖండిస్తూ కాగితాలు వ్రాసి వేదికమీదికి పంపారు. మరి కొందరు వేదికపైకి ఎక్కివచ్చారు. ఇంతలో గల్లంతు జరిగింది. స్వ. వి.

ఎన్నికలలో విద్యార్థుల వైఖరి: ఫెడరేషన్ కార్యదర్శి ప్రసంగం

గుంటూరు డిశెంబరు 8: నిన్న సాయంకాలం గాంధిపార్కులో జరిగిన బహిరంగ సభలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి జి. ఎన్. దాసరిగారు ఎన్నికలలో విద్యార్థుల వైఖరిని వివరించారు. నాలుగేండ్ల కాంగ్రెసు ప్రభుత్వంలో విద్యార్థి సమస్యలు ఏవీ తీరలేదనీ, ప్రభుత్వ ఆదాయంతోపాటుగా విద్యాభివృద్ధి కార్యక్రమం జరుగలేదనీ విమర్శించారు. విద్యార్థుల సమస్యలు ఆంధ్రరాష్ట్రం వస్తే కొంతవరకు పరిష్కారం కాగలవన్నారు. ఇటీవల ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ వారు విజయవాడ సమావేశంలో చేసిన తీర్మానాలను వివరించారు. చాలా మంది విద్యార్థులకు ఓటింగ్ హక్కు లేక పోయినందుకు విచారాన్ని వెల్లిబుచ్చారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాల విద్యార్థి సీతాపతిరావుగారు సభారంభంలో దాసరి గారిని సభికులకు పరిచయం చేశారు. స్వ. వి.

సోషలిస్టు అభ్యర్థులరాయబారం

మదరాసు నగరంనుండి సోషలిస్టు పార్టీ తరపున అభ్యర్థులుగా నిలబడిన శ్రీ టి. యస్. రామానుజం, యం. ఎస్. అప్పారావు, శ్రీ ప్రతాప్‌గార్లు ఇవ్వాళ ప్రధానఎన్నికోద్యోగినిచూచి కొన్ని సౌకర్యాలు ఇప్పించుట అవసరమని విన్నవించారు.

ఓటర్ల జాబితాలు కొన్నింటిని ఉచితంగా సప్లయి చేయించాలని అరుగంటల వ్యవధితో నోటీసు ఇచ్చిన బహిరంగసభలు జరుపుటకు అనుమతి ఇప్పించాలనీ, కార్లకు శబ్ద విస్తరణ పరికరాలను అమర్చి ప్రచారం చేసుకొనుటకు వీలు కలిగించాలని విజ్ఞప్తిలో కోరారు.

సంస్కృత ప్రవేశిక పరీక్ష

మద్రాసు, డిశెంబరు 12: ఈసారి సంస్కృతి ప్రవేశిక పరీక్షలు 1952 ఏప్రిల్ నెలలో జరుగనున్నాయి. హాజరుకావదలచినవారు జనవరి 21 లోగా నే దరఖాస్తును, రుసుమును ప్రభుత్వపరీక్షల కమిషనరు (మద్రాసు) కార్యాలయానికి అందచేయాలి.

ఉద్యోగ వార్తలు

మదరాసు, డిసెంబరు 15: కర్నూలుజిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ కె. కొండలరావుగారిని మదరాసులో మోబేస్ రోడ్ ఎరియాస్కీము మండివల్లి స్ట్రీటు స్కీములకులాండ్ అక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

కడపజిల్లా సప్లయి ఆఫీసరు జనాబ్ వై. యం. సర్దార్ ఖాన్ గారిని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగ నియమించారు.

విజ్ఞాపన
ఢిల్లీ పార్లమెంటు (లోకసభ)కు రాజమండ్రి నియోజకవర్గము (భద్రాచలం, బూరుగుపూడి, పెద్దాపురం, రాజమండ్రి, అమలాపురం, రాజోలు) నుండి స్వతంత్ర అభ్యర్థి
శ్రీ అవసరాల రామారావు
బి.ఎ., బి.ఎల్. గారికి
మీకుగల రెండువోట్లలోనూ ఒక వోటును దయచేసి పడవగుర్తుగల పెట్టెలో వేయండి.

శుభవార్త అర్థపనిచ్చి నేడే తెప్పించుకొని లాభము పొందండి.
5 నెల్సులో నడచు రేడియో
కేవలము 25-0-0 లోనే
*ఉదయమునుకువార్తలు *మంచిమంచిపాటలు వద్యములు *మనోహరకథలు విని ఆనందమొందవలెనన్న నేడే ఆర్డరునిచ్చి తెప్పించుకొని ఆనంద మొందండి సేల్టిబాగ్ ఇందు కావలసినవస్తువులు వెంటనే ఉచితముగా ఇవ్వబడును. వెల-పావర్‌ఫుల్ సెట్ (1కం) 30-0-0 సాధారణమైనది (2కం) 25-0-0 సూచన: తమఅడ్రసు ఇంగ్లీష్‌లో వైన హిందీలోనైన స్పష్టముగా వ్రాయండి.
VIGYAN KENDRA. (A.P.M.)
JULLUNDUR CITY. (E. P)



యావజ్జీవం పించను

మీరు పింఛనులేని ఉద్యోగం, లేక, వృత్తి వ్యాపారాలు చేస్తున్నారా? ఈ సులభమైన "స్వయం సహాయ" పెట్టుబడి విధానం ద్వారా మీకుకూడా యావజ్జీవం పింఛను అభిమ్తుంది.

ఇప్పుడే ప్రారంభించండి. ఉదాహరణకు రు. 150 విలువగల పన్నెండు సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేటును నెలకు ఒకటి చొప్పున పన్నెండు సంవత్సరాలవరకు నియమప్రకారం కొనండి. 1963 లగాయతు ఈ సర్టిఫికేట్లు నెలకు ఒకటి చొప్పున ఫలిస్తుంటాయి. అప్పుడు నెలనెలకు ఒక సర్టిఫికేటుకు సొమ్ము వాపసు పుచ్చుకోండి. దానిద్వారా మీకు లభించే రు. 75 బోనసును మీరు పింఛనుగా స్వీకరించి, మూలధనం రు. 150 మరిగి పెట్టుబడి పెట్టండి. ఇట్లు 1963 లగాయతు మీకు నెలనెలకు నిత్యమంగా రు. 75 ఆదాయం చేకూరుతుంది. అంతే కాక, మీరు కూడబెట్టిన మొత్తం మూలధనం రు. 21,600 మీప

క్రీడా రంగం

ఇండియా ఫుట్‌బాల్ జట్టు గెలుపు

సింగపూర్, డిసెంబర్ 15: దూరపు ప్రాన్యంలో పర్యటిస్తున్న ఇండియా ఫుట్‌బాల్ జట్టు యీరోజున ఒక్క గోలుతో సింగపూరు సివిలియన్సు జట్టును ఓడించారు.

మద్రాసు ఫుట్‌బాల్ లీగ్

మద్రాసు, డిసెంబరు 16: ఫస్టు డివిజన్ ఫుట్‌బాల్ లీగులో గత సాయంకాలం స్టేడియంలో జరిగిన ఆటలో వింకోపోర్టర్సు క్లబ్ జట్టు 3 గోల్సులో త్యాగరాయనగర్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టును ఓడించారు. త్యాగరాయ నగర్ జట్టు గోలు చేయలేదు.

బొంబాయి క్రికెట్ టెస్టు

బొంబాయి, డిసెంబరు 16:—

బొంబాయిలో జరుగుతున్న రెండవ క్రికెటు టెస్టు పోటీలో ఇండియా జట్టు మొదటిఇన్నింగ్సులో 9 వికెట్లనష్టానికి 485 పరుగులు చేసి నిన్న సాయంకాలం 3-55 గంటలకు తమ ఇన్నింగ్సు ముగిసినట్లు డిక్లేర్ చేశారు. ఆ తరువాత ఇంగ్లండుజట్టు బాటింగు ప్రారంభించి ఆటముగిసే సమయానికి ఒకవికెట్ నష్టానికి 40 పరుగులు చేశారు.

ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్సు స్కోరువివరాలు: మంత్రి-80, రాయ్ 140, ఉమ్రిగర్-8. వాజాకె (రకీ అవుట్)-155. అమర్‌నాథ్-32. పర్యాటే-18. అధికారి-25. గోపినాథ్ (నాట్ అవుట్)-50 సాహానీ-6. మన్కడ్-0. సిందే (నాటవుట్) 8. ఎక్‌స్ట్రాస్-4. మొత్తం 9 వికెట్లకు 485 పరుగులు. ఇంగ్లండు బౌలర్లలో స్టాథమ్ 96 పరుగుల నష్టానికి 4 వికెట్లు టాటర్‌సాల్ 112 పరుగుల నష్టానికి 3 వికెట్లు, లెనవీటర్ 88 పరుగులనష్టానికి ఒకవికెటు తీసుకొన్నారు.

న్యూస్‌ప్రింట్ వాడకం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: న్యూస్ ప్రింటును వార్తాపత్రికల ప్రచురణకే గాక ఇతరప్రయోజనాల నిమిత్తం గూడా వినియోగించుకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం యీమధ్య తాత్కాలికంగా ఒక ఉత్తర్వు జారీచేసింది. ఈ ఉత్తర్వుకాలపరిమితి డిసెంబరు 16 వ తేదీతో అంతంచేయవలసింది, కాని ప్రభుత్వం ఇప్పుడు తిరిగి 3 నెలలపాటు ఈ ఉత్తర్వుగడువును పొడిగించింది.

రేడియో

డిసెంబరు 18 మంగళవారం

విజయవాడ

[illegible] తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) [illegible] మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥ [illegible] 12-15 వరకు బొంబాయి [illegible] సమీక్ష.

[illegible] వలె 1-30 మద్రాసు (ఎ) [illegible] వా॥ 1-50 తెలుగున వా॥ [illegible] క్రికెటు టెస్టు సమీక్ష 3 35 బొంబాయి క్రికెటు టెస్టు సమీక్ష.

పా॥ 5-30 ఎస్. వి. భానుమతి 5-50 రాజా అగస్టాన్ దేవ్ వర్మ. వయొలిన్ 6-10 సంగీత ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి తదన నిర్వహణ ముప్పి లక్ష్మీనారాయణ జానపద గీతం విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానము 7-30 సంగీత శిక్షణ 7-45 చిత్ర వాణి (రి) 8 ఎస్. వి. భానుమతి 8-30 రాజా అగస్టాన్ దేవ్ వర్మ వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఆంగ్లమున ప్రసంగం 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-20 ఎం. షణ్ముఖ నుండరం 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 కొరుకైక్కి ఆర్. నారాయణస్వామి 1 మహిళామండలి 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలింసంగీతం (రి) 2.10 (బి) వలె 4 (బి) వలె 4 30 పాశ్చాత్యసంగీతం (రి).

సా॥ 5-30 ఎస్. ఆర్. పిళ్లపతి వయొలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 సినిమా ప్రకటనలు వాతావరణము 6-20 మహారాజపురం కోదండరామన్ 7 ఫిలిం సంగీతం (రి) 7-30 తమిళమున ప్రసంగం 7 45 జి. గోపాలకృష్ణయ్యర్ వయొలిన్ తిరువనుండి 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీ పాఠము 9 30 (బి) వలె 10 వాద్యసంగీతం (రి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వలె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలింసంగీతం (రి) 1.50 తెలుగున వా॥ 2 పారంపరి విలయ వాద్యసమ్మేళనం 2-15 టి. రంగనాథ్. 4. డి. వట్టమ్మాళ్.

సా॥ 5 30 (ఎ) వలె 6-20 పాయంసంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతము సాహిత్యము ప్రసంగం పి. వి. రాజమన్నార్ 7-45 (ఎ) వలె 9 15 తమిళనాటిక 9-30 ఆలాపనం ఎస్. రామచంద్రన్ 10 (ఎ) వలె 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ తెలుగున వా॥ 7 15 తెలుగున హిందీలో నేటి కార్యక్రమసమీక్ష 7 20 టి. పన్నుసుబ్బయ్య భాగవతారం 7-50 గోపి కాశీరాయి (రి) 8 ఆంగ్లమున వా॥ 8.15 ఎస్. నరోత్తమరావు 8.30 గులాం సిద్దికి ఖాన్ 8-45 జుహీదారి.

మ॥ 12-30 ఉజనావళి (రి) రికార్డులు 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 మరాహష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 మహారాజపురం కోదండరామన్ 7 ఫిలిం సంగీతం (రి) 7-30 తమిళమున ప్రసంగం 7 45 జి. గోపాలకృష్ణయ్యర్ వయొలిన్ తిరువనుండి 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీ పాఠము 9 30 (బి) వలె 10 వాద్యసంగీతం (రి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వలె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలింసంగీతం (రి) 1.50 తెలుగున వా॥ 2 పారంపరి విలయ వాద్యసమ్మేళనం 2-15 టి. రంగనాథ్. 4. డి. వట్టమ్మాళ్.

సా॥ 5 30 (ఎ) వలె 6-20 పాయంసంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతము సాహిత్యము ప్రసంగం పి. వి. రాజమన్నార్ 7-45 (ఎ) వలె 9 15 తమిళనాటిక 9-30 ఆలాపనం ఎస్. రామచంద్రన్ 10 (ఎ) వలె 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ తెలుగున వా॥ 7 15 తెలుగున హిందీలో నేటి కార్యక్రమసమీక్ష 7 20 టి. పన్నుసుబ్బయ్య భాగవతారం 7-50 గోపి కాశీరాయి (రి) 8 ఆంగ్లమున వా॥ 8.15 ఎస్. నరోత్తమరావు 8.30 గులాం సిద్దికి ఖాన్ 8-45 జుహీదారి.

మ॥ 12-30 ఉజనావళి (రి) రికార్డులు 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 మరాహష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 మహారాజపురం కోదండరామన్ 7 ఫిలిం సంగీతం (రి) 7-30 తమిళమున ప్రసంగం 7 45 జి. గోపాలకృష్ణయ్యర్ వయొలిన్ తిరువనుండి 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీ పాఠము 9 30 (బి) వలె 10 వాద్యసంగీతం (రి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వలె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలింసంగీతం (రి) 1.50 తెలుగున వా॥ 2 పారంపరి విలయ వాద్యసమ్మేళనం 2-15 టి. రంగనాథ్. 4. డి. వట్టమ్మాళ్.

సా॥ 5 30 (ఎ) వలె 6-20 పాయంసంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతము సాహిత్యము ప్రసంగం పి. వి. రాజమన్నార్ 7-45 (ఎ) వలె 9 15 తమిళనాటిక 9-30 ఆలాపనం ఎస్. రామచంద్రన్ 10 (ఎ) వలె 10-30 ముగింపు

జపాన్ తిరిగీ ఆయుధాలనుధరించక తప్పదు

డలెస్ ఉద్ఘాటన

టోక్యో, డిసెంబర్ 14: "ఆయుధధారణం జపానీయులకు హక్కు మాత్రమే కాదు. అది వారికి కర్తవ్యంగూడా. స్వతంత్ర దేశమైన జపానుకు, స్వతంత్ర జాతుల సమిష్టిరక్షణ సన్నాహాలపట్ల ఒక బాధ్యత ఉన్నది." అని అమెరికా సంచారగాయబారి జపాన్ శాంతి ఒప్పందం, పసిఫిక్ రక్షణ ఒప్పందాలకు సూత్రధారి అయిన జాన్ ఫాస్టర్ డలెస్ నేడు జపాన్ ప్రజలకు హెచ్చరిక చేశారు.

అమెరికా తోడ్పాటు

జపాన్ సైనికశక్తిని క్రమంగా పెంపొందించేనిమిత్తం అమెరికన్-జపాన్ సంయుక్త సైనిక సంఘం ఒకదానిని ఏర్పాటుచేసే విషయమై డలెస్ నిన్న జపాన్ ప్రధాని యొషీదాతో చర్చించినట్లు తెలుస్తున్నది. ఆ సంఘంఏర్పాటుపై మిత్రి సర్వసేనాని జనరల్ రిడ్జివేతో యొషీదా జరిపిన సంప్రదింపుల్లో ఒప్పందం కుదిరినట్లు కూడా తెలుస్తున్నదని యు. పి. ఐ-ఫ్రాన్స్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నారు.

సైనిక వ్యవహారాలకు సంబంధించిన సమిష్టి ఆర్థిక సంఘాన్ని ఏర్పరిచే విషయం అంతికంతకూ నికరరూపం దాలుస్తున్నదనీ, పరిపాలన విషయమై ఉభయప్రభుత్వాలూ చేసుకునే ఏర్పాట్లలో ఇదికూడా చేరుతుందని తెలుస్తున్నది.

అగ్నిప్రమాదంలో కుటుంబ నాశనము

అహమ్మదాబాదు, డిసెంబర్ 15: నిన్న వేకువజామున ఇక్కడికి 75 మైళ్ళదూరంలోవున్న కాంబేలో ఒక ఇల్లు నిప్పంటుకొన్నది. ఆ యింటిలో నిద్రపోతున్న ఒకకుటుంబము, 7 గురితో కూడినది మంటల్లో చిక్కుకొని దగ్ధమైపోయింది. మంటలు ఆవరించడం వల్ల యీ 7 గురూతిప్పించుకొని పోవడానికి వీలులేకపోయింది.

కెనడాలో విదేశాల కరెన్సీ మారకపు కంట్రోలు రద్దు

ఒట్టావా, డిసెంబరు 14: విదేశాల కరెన్సీ మారకంపై కంట్రోలు నుపూర్తిగా రద్దు చేసినట్లు కెనడా ఆర్థిక శాఖామంత్రి డగ్లస్ ఆబట్ ఈరోజున ప్రకటించారు. ఈ సందర్భంలో ఆయన కామన్సుసభలో ఇంకా ఇలా ప్రకటించారు:-"అన్ని రకాల కరెన్సీ మారకంపై నిర్బంధాలు తొలగించడానికి ప్రభుత్వం నిశ్చయించినది. ఈసందర్భంలో త్వరలో నే ఒకచట్టం చేయడం జరుగుతుంది."

ఇండియా, సింహళ వ్యాపార సంప్రదింపులు

కొలంబో, డిసెంబరు 24: నాలుగు రోజులనుంచి జరుగుతున్న ఇండియా, సింహళ వాణిజ్యసంప్రదింపులు సోమవారం వరకూ నిన్న వాయిదా వేయబడినవి

జాఫ్నా పాగాసమీప ఇండియా దిసుమతిసంకొల తిగ్గింపు, సింహళానికి ఇండియానుంచి ఉక్కు, జనుము ల సప్లయి మొదలైన ముఖ్యాంశాల మీద భారతప్రతినిధివర్గం ఢిల్లీతో సంప్రదించేనిమిత్తం యీ వాయిదా కోరపడ్డది.

రాష్ట్రంలో బట్ట విక్రయం

మద్రాసు, డిసెంబరు 15: దక్షిణ భారతదేశంలోని మిల్లులలో తయారయ్యే బట్టలో గుత్తా వ్యాపారస్థులకు విక్రయింపబడే మొత్తంపై ఆ వ్యాపారస్థులు అన్కుకరపన్ను చెల్లించవలసిన అక్కరలేదని మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు చేసినది. మిల్లులలో తయారయ్యే బట్టలో మూడింట రెండువంతులు గుత్తా వ్యాపారస్థులకు విక్రయింపబడుతుంది.

మద్రాసుకు సయాం బియ్యం

మద్రాసు, డిసెంబరు 15. 8850 టన్నుల తాయ్‌లాండ్ బియ్యంతో 'ఎస్. ఎస్. ఉర్లావా' అనే ఓడ డిసెంబరు 18 న మద్రాసు హార్బరుకు వచ్చింది. ఈ బియ్యంలో మద్రాసుకు 1,850 టన్నులు, మైసూరుకు 1,000 టన్నులు, హైదరాబాదుకు 1,000 టన్నులు లభిస్తవి.

పన్నులు వసూలుచేసే అధికారుల అవినీతి

కఠిన చర్యలు గైకొన

ట్రూమన్ నిశ్చయం

వాషింగ్టన్, డిసెంబరు 13: పన్నులు వసూలుచేసే అధికారులు నీతి బాహ్యులుగా వున్నారని, ఇందువల ప్రభుత్వానికి అనేక లక్షలడాలర్లు నష్టం వస్తున్నదని విమర్శలు జరిగాయి. ఈ విమర్శలు నానాటికీ హెచ్చిపోతున్నవి. ఈ నీతి బాహ్యతను అణచివేయడానికి ఈ వారాంతంలోపుగా నేను కఠినమైన చర్యలు గైకొందును' అని ప్రెసిడెంటు ట్రూమన్ నేడు పత్రికా ప్రతినిధులసభలో ప్రసంగిస్తూ చెప్పారు. 'అక్రమాలు చేసినవాళ్లు, వారెంత గొప్పవాళ్లయినా సరే నేను క్షమింపవ్వను. నీతి బాహ్యతను అణచివేయడానికి వెంటనే చర్యలు గైకొంటాను. కనుక ఇది వచ్చే ఎన్నికలో ఒక సమస్యగా వుండదు' అని ఆయన అన్నారు.

ఆర్థిక కమిషన్ వారు ఇటీవల కె. సి. నియోగీగారి అధ్యక్షతన న్యూఢిల్లీలో సమావేశమై ముందు కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నారు. అధ్యక్షులు నియోగీగారు మధ్యన కూర్చున్నారు.



ఉపాహారశాల ఉద్యమం

మహిళల కర్తవ్యం

మున్షీసతి ఉద్బోధ

మదరాసు, డిసెంబర్ 15: మహిళల ఆహారసంఘం చేస్తున్న సేవనుగమనించి వారిచే నిర్వహించబడుతున్న ఉపాహారశాలల ఉద్యమానికి యావన్మంది తోడ్పడాలని అ. భా. మహిళాఆహారకవున్సిల్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి లీలావతీమున్షీ నిన్న నుంగంబాక్కంలో స్త్రీల క్రిస్టియన్ కళాశాలలోమాట్లాడుతూ విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ టోనీ విక్టోరియూగారు స్వాగతమిస్తూ శ్రీమతి మున్షీగారుచేస్తున్న జాతీయ సేవను ప్రశంసించారు. పట్టణాల్లో ఫలహారశాలలను పెట్టిన సరిపోదు. యీ ఉద్యమం పల్లెటూళ్ళకు ప్రాకాలని అన్నారు.

భావనగర్ మహారాణీగారు రానందున అధ్యక్షతవహించిన శ్రీమతి పి. వి. చెరియన్ స్త్రీల ఆహారకవున్సిల్ వారు చేస్తున్నపని విశదపర్చారు.

శ్రీమతి మున్షీ మాట్లాడుతూ 16 నెలల క్రితం స్థాపించబడిన ఆహారకవున్సిల్ దేశంలో ఒక పెద్ద కుటుంబంగా పెరిగిందన్నారు. కవున్సిల్‌కు ముందుగ సహాయంలభించింది క్లబ్‌వాల ద్వారా మదరాసు మహిళలనుండే. ఇండియా ప్రభుత్వం ఆహార ధాన్యేతరపదార్థాల ప్రచారానికి కృషిచేస్తోంది. మహిళలతో ఒకసంఘాన్ని ఏర్పాటుచేశారు. అదేవిధంగా రాష్ట్రాలలోకూడా సంఘాలు ఏర్పడ్డాయి. మొదట్లో ఇదంతా ధనవంతులైన ఆడవాళ్ళకు పనిలేక చేస్తున్నపనిఅని అపోహపడ్డారు. చవకగ రుచిఅయిన పదార్థాలను సప్లయి చేస్తుంటే మెల్లిగదాని ప్రయోజనం గుర్తించారు. మహిళా సంఘంవారు ప్రస్తుతం ఢిల్లీ, బొంబాయి, సిమ్లా, హైదరాబాద్, కలకత్తా, మదరాసులలో నిర్వహిస్తూవున్నారు. దీనినిమిత్తం ప్రభుత్వధనంఏమీ ఖర్చుఅవటంలేదు. స్వయంకృషితో నిర్వహించబడుతున్నాయి. ఆహార మంత్రివర్గాన్ని విమర్శించేవాళ్ళు కూడా మహిళా సంఘం వారి యీ సేవను మెచ్చుకుంటున్నారు ఉత్తరాదిన అనేక పట్టణాలవారు ఫలహారశాలలను ఏర్పాటు చేయమని కోరారు. నగరంలో నిలవ త్రొక్కుకుంటేగాని ఆపని సాధ్యంగాదు. ఢిల్లీలో అనేక హోటళ్లు మహిళా సంఘంవారి ఫలహారశాలల సమానాలలో పనిచేస్తున్నాయి. రాష్ట్ర ఆహారకవున్సిల్ సభ్యులు (1) వారానికి ఒకరోజు ధాన్యేతరపదార్థములనే వాడెదమనీ (2) ఆహారమును వృథా చెయ్యమని (3) బాక్ మార్కెటులో కొనమని (4) సస్యాభివృద్ధికి కృషి చేయుదుమని ప్రతిజ్ఞ తీసుకోవాలి. జనతా ఎక్స్‌ప్రెస్‌లో ఫలహారశాలలను నిర్వహించాలనే ప్రతిపాదన వుంది. రైల్వే అధికారులు ఆమోదించారుగాని అందుకు అవసరమైన పైపులు రావటమే తిరువాయి. ఫలహారశాలలను నడుపుటలో శిక్షణ ఇచ్చుటకు ఢిల్లీ బొంబాయిలో స్కూళ్లను స్థాపించదలచాం అని శ్రీమతిమున్షీ అన్నారు.

డిప్యూటీ ఆహారమంత్రి శ్రీ తిరుమలరావుగారు మాట్లాడుతూ శ్రీమతి మున్షీగారి సహాయం లేకపోతే ఆహార మంత్రివర్గం బాధలు భరింపరానివిగా వుండేవన్నారు. జనీవా ఎక్స్‌ప్రెస్‌లో ఫలహారశాలలను నిర్వహించాలనే ప్రతిపాదనను తిరుమలరావుగారు ప్రశంసించారు.

శ్రీ ఎ. బి. చెట్టిగారు మాట్లాడిన తర్వాత క్లబ్‌వాలాగారి అభినందనలతో సభముగిసింది.

శ్రీమతి మున్షీ, శ్రీ తిరుమలరావుగార్లు మదరాసు మహిళా ఆహారసంఘంవారు నిర్వహిస్తూవున్న "అన్నపూర్ణ" ఫలహారశాలను దర్శించారు. శ్రీమతి క్లబ్‌వాలా, శ్రీమతి పి. వి. చెరియన్, సెంట్రల్ టెంపరేచర్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. నంకటాచారిగారు వారికి స్వాగతమిచ్చారు. శ్రీమతి మున్షీ 'టీ' అనంతరం సభ్యులతో ముచ్చటిస్తూ అనీతి కాలంలో "అన్నపూర్ణ" ఫలహారశాలల పక్కాభవనంలోకి మారగలదని ఆశించారు. వంట యిల్లు చాల చిన్నదిగా వుందని విశాలంగా వుండటం అవసరం అని ఆమెగారన్నారు. శ్రీ తిరుమలరావుగారు మదరాసు ప్రభుత్వం పూర్తిగ సహాయం చేస్తుందని ఆశించారు.

ధీశాలి సర్దార్ పటేల్

బొంబాయిలో మృతవార్షిక సమావేశం: ఖేర్, పాటిల్ ప్రభృతుల జోహార్లు

బొంబాయి, డిసెంబరు 15: సర్దార్ పటేల్ ప్రథమ సాంవత్సరిక సందర్భమున బొంబాయిలో నేటి ఉదయం పతాకవందనోత్సవం, సాయంకాలము మహాసభి జరిగాయి. పతాకవందనోత్సవంలో బొంబాయి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ సర్దార్ దేశసేవను ప్రశంసించారు. సాయంకాలం జరిగిన మహాసభలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్, భారత ప్రభుత్వ మంత్రి శ్రీ గాడ్గిల్, శ్రీ ఎస్. కె. పాటిల్ గారలు సర్దార్ గుణగణాలను, దేశసేవను ప్రస్తుతించారు.

శ్రీ బి. జి. ఖేర్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: గాంధిమహాత్ముడు స్వాతంత్ర్యానికి మార్గం దర్శించాడు. గాంధిమహాత్ముని నిర్ణయాలను ఆచరణలో పెట్టేభారము ఆయన అనుచరులపైబడింది. ఈ అనుచరులలో సర్దార్ పటేలు ప్రథమగణ్యుడు. ఇప్పుడు మనమహానాయకుడైన పండితి నెహ్రూ ఒంటరిగా కష్టాలను యెదుర్కొంటున్నారు. దేశపరిపాలనా భారమంతా ఆయన నెత్తిమీద పడింది. పండితి నెహ్రూకు బలం చేకూర్చి, మనలను, మనదేశాన్ని ప్రస్తుత కష్టాలనుండి విముక్తి చేయడమే సర్దార్ పటేలు స్మృతిని గౌరవించడానికి ఉత్తమ మార్గము."

గాడ్గిల్ గారు ఇలా అన్నారు: "స్వాతంత్ర్యం చేకూరిన తరువాతి భారతదేశాన్ని రాజకీయంగా ఏకం చేసినవాడు సర్దార్ పటేలు. సర్దార్ ఉత్తమ రాజనీతివల్లనే భారతదేశం ఏకమైంది; బలీయమును, కేంద్రీకృతమును అయిన ప్రభుత్వం క్రింకిలేచింది. భారతదేశమంతా ఒక్క ప్రభుత్వం క్రిందికి రావడం ఇదే మొదలు. సర్దారు కతినుడని పేరు పొందినా ఆతని హృదయము నవనీతసమానమైనది. పోరాటంలో ఆయన దయాదాక్షిణ్యాలు లేకుండాపోరి వీరుడైనా శాంతి సమయంలో గొప్ప పరిపాలకుడు. దేశమంతటిని ఏకంచేసినవాడు. వాక్‌శూరుడు కాడు. కార్యశూరుడు.

శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ ఒక మహావ్యక్తి మనలను వీడిపోయినాడని, సర్దార్ పటేలు యిప్పుడున్నట్లయితే అనేక సమస్యలు పరిష్కారమైవుండేవని అన్నారు. సర్దార్ స్మారకనిధికి ఉదారంగా ద్రవ్యం సమర్పించాల్సిందని ప్రజలను ఉద్బోధించారు.

మురార్జీ దేశాయి జోహార్లు

అహమ్మదాబాదు, డిసెంబరు 15: బొంబాయి హోంశాఖామంత్రి శ్రీ మురార్జీ దేశాయిగారు ఇక్కడి ఒక సభలో ఉపన్యసిస్తూ భారతదేశాన్నంతటిని ఏకంచేసిన కీర్తి సర్దార్ పటేలుకు దక్కిందన్నారు. సర్దార్ పటేలు చూపిన మార్గాన్ని అనుసరించి మనము భారతదేశాన్ని మహత్తరమైన దేశంగాను, సౌభాగ్యవంతమైన దేశంగాను చేయాలన్నారు.

మహారాష్ట్రం జోహార్లు

సర్దార్ పటేలు నిరుపమానమైన దేశసేవకుడు. మహారాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు గాఢ కృతజ్ఞత వల్లడించారు. సర్దారు ప్రథమ సాంవత్సరిక సందర్భమున ఒక ప్రకటనచేస్తూ సంఘంవారు ఇలా అన్నారు: సర్దార్ పటేలు భారతి రిపబ్లికను బలీయమైనదిగా చేసి 'భారతదేశ బిస్మార్క్' అనే బిరుదు సంపాదించారు. ఈ బిరుదును ఆయన అర్హుడు. స్వాతంత్ర్య భారతి నిర్మాతలలో అగ్రగణ్యుడును, గాంధి మహాత్ముని కుడిభుజమునూ అయిన సర్దార్ పటేలుకు, గౌరవ పురస్సరముగా అత్యంతి వినమ్ర భావంతో జోహార్లు అర్పిస్తున్నాము."

మణిబెన్ పటేల్ రాక

మదరాసు, డిసెంబరు 15: సర్దార్ వల్లభ్‌భాయిపటేలు కుమార్తె కుమారి మణిబెన్ పటేల్ ఇవ్వాళ మధ్యాహ్నం బొంబాయినుండి ఇక్కడికి వచ్చి వెంటనే కన్నూర్ వెళ్లారు. శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీమతి వామగిరి, భగవాన్ దాస్ గోయంకా మోహన్‌లాల్ మెహతా ప్రభృతులు ఆమెకు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు.

శతావధాని విశుపాటి చిదంబర శాస్త్రిగారి నిర్యాణం

తెనాలి, డిసెంబరు 14: సుప్రసిద్ధ సంస్కృతాంధ్రకవులు పిశుపాటి చిదంబరశాస్త్రిగారు యిక్కడి తమ సోదరుని యింట మంగళవారం రాత్రి 9 గం. కు మృతినొందినరని తెలుస్తున్నది. వీరి వయస్సు 60. వీరు మైసూరు మహారాజా ఆస్థాన విద్వత్కవి బిరుదాన్ని పొందారు. ఈబిరుదాన్ని అలంకరించిన ఆంధ్రులు వీరు ఒక్కరే. సూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయంలో 18 సంవత్సరాలు పనిచేశారు. కాశీ, దర్భంగ తిరువాన్కూరు, కొచ్చిన్, గద్వాల, వంకటగిరి, అనంతశయనం, పిఠాపురం ఆస్థానాలలో 150 కి పైగా శతావధాన అష్టావధాన, అశుకవితా ప్రదర్శనలు చేసి, దర్భాంగ మహారాజుగారి చే 'కావ్య కలానిధి' బిరుదాన్నీ, తిరువాన్కూరు మహారాజుగారివల్ల 'కవివీర సింహ కంకణాన్ని' కానుకలుగా పొందారు. రాజగోపాల్ వినోదునుచే వీరి గ్రంథంలో తాముచేసిన విద్వత్ ప్రదర్శనలను వివరించి వున్నారు. అష్టాదశ పురాణాలలో ఒకటైన పద్మపురాణాన్ని వీరు అనువదించారు. అది యింకా అముద్రితమే.

తిరుపతి యాత్రీకులకు సౌకర్యాలు

నగరంలో సమాచారశాఖ ప్రారంభం

మదరాసు, డిసెంబరు 16: పూర్వకాలంలో దేవస్థానాలు పూజా మందిరాలుగనే గాక విజ్ఞాన కేంద్రాలుగ కూడా వుండేవి. కాలక్రమేణా వాటిలో కూడా మార్పువచ్చింది. మరల దేవస్థానాలు విజ్ఞాన కేంద్రాలుగా మారాలని వ్యాయామూర్తి శ్రీ పి. రాజగోపాలన్ నిన్న సాయంత్రం రాయపేటలో తిరుపతి దేవస్థాన సమాచార కార్యాలయమును ప్రారంభిస్తూ అన్నారు.

ట్రస్టీలబోర్డు చైర్మన్ శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు స్వాగతమిస్తూ నేడు ప్రారంభంకానున్న సమాచార కార్యాలయాన్ని విజ్ఞానకేంద్రంగా అభివృద్ధిచేయుటకు ఉద్దేశించబడిందనీ, ఈ యత్నం జయప్రదమైన ఎడల బొంబాయి, హైదరాబాద్, బెంగుళూరులాంటి ప్రధాన నగరాలలో సమాచారశాఖలను ప్రారంభించాలనే ఉద్దేశ్యం వుందనీ అన్నారు.

శ్రీ రాజగోపాలన్‌గారు సమాచారశాఖను ప్రారంభిస్తూ భగవంతునికి కూడా ప్రచారం అవసరమా అని తోచవచ్చును కాని ఈ విషయాన్ని ఆదృక్పథంతో చూడగూడదన్నారు. యాత్రీకులకు సర్వసౌకర్యాలు కలుగచేయుచున్నందుకు కమిషనర్ శ్రీ సి. అన్నారావు, ట్రస్టీల సేవను ప్రశంసించారు.

శ్రీ ఎ. యం. యం. మురుగప్పచెట్టిగారు టి. వి. సైకిల్సు లిమిటెడ్‌లో మొదట కూర్చబడిన సైకిలును శ్రీ వెంకటేశ్వర స్వామికి బహూకరించారు దేవస్థానం తిరుపతి కమిషనర్ శ్రీ అన్నారావుగారు సైకిలును స్వీకరించారు. శ్రీ సి. రామానుజాచారిగారు అభినందనలు తెలిపారు.

"తిరుపతి యాత్ర" అనే సినిమా ప్రదర్శించబడింది.

ఖైదీల నిరశనదీక్ష విరమణ

బందరు, డిశెంబరు 15.

ప్రస్తుతం రాజకీయ నిర్బంధితుడు జైల్లో ఉన్న, బందరు నియోజకవర్గపు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుండాబత్తుల ఆంజనేయులకు, మద్రాసు హైకోర్టువారు జామీనుపై విడుదల చేయాలని ఉత్తర్వు చేసినట్లు యిక్కడ తెలియవచ్చినది. ఈ సంగతి తెలియగానే, మూడు రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న రాజకీయ ఖైదీలు తమదీక్ష విరమించారు.

మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటు

మద్రాసు, డిసెంబరు 15: మద్రాసు కార్పొరేషన్ తరఫున శ్రీ గుంటూరు నరసింహారావుగారు నిన్న పోటీ లేకుండా మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటు సభ్యుడుగా ఎన్నికైనారు. ఈ ఏడాది డిసెంబరు 22 న సెనేట్ సభ్యత్వంనుండి విరమించుకుంటున్న డాక్టర్ ఎమ్. సంతోషంగారి స్థానంలో శ్రీ నరసింహారావుగారు ఎన్నుకొనబడ్డారు. ఆ స్థానానికి శ్రీ నరసింహారావుగారి నామినేషన్ ఒక్కటి మాత్రమే దాఖలు చేయబడినది.

సూడాన్ భవిష్యత్తు

జనవాక్య నిర్ధారణ పట్ల ఉమ్మాపార్టీ వైఖరి

ఖార్టూమ్, డిసెంబరు 14: సూడాన్‌లో రాజ్యాంగ సంస్కరణలు ప్రవేశపెట్టే విషయంలో ప్రభుత్వంతో సహకరిస్తూన్న రాజకీయ పక్షం ఉమ్మాపార్టీ కొన్ని షరతులకులోబడి సూడాన్‌లో జనవాక్య నిర్ధారణ జరిపే ప్రతిపాదనను బలపరుస్తున్నది. ఉమ్మాపార్టీ కార్యదర్శి అబుల్లా షేఖరల్ షేడిక్కడ పైవిధంగా ప్రకటించారు.

ఆ షరతులను అయన ఇలా వివరించారు:-"సూడాన్ ఐక్యత విషయంలోను, సూడాన్‌పై ఈజిప్టు రాజ్యసార్వభౌమాధికారం విషయంలోను ఈజిప్టు ఇటీవల జారీచేసిన ప్రకటనలను మొదట రద్దు చేసుకొనవలసి ఉన్నది. సూడాన్ స్వతంత్ర రిపబ్లిక్ కావాలని ఉమ్మాపార్టీ కోరుతున్నది. ఈజిప్టు, బ్రిటన్‌ల అధికారంనుండి విముక్తి పొందడాన్ని బలపరిచే రాజకీయపక్షాలన్నీ ఉమ్మాపార్టీల లక్ష్యాల సాధనకు తోడ్పడుతున్నట్లే పరిగణింపబడుతుంది."

కాంగ్రెసు పరిపాలన

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి విమర్శ

కలకత్తా, డిసెంబరు 15: ఎన్నికలలో గెలు